విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పోతునూరు ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఒకరోజు బాధ్యతలు స్వీకరించి ఒకరికొకరు పోటీపడి తమ పాత్రలను నిర్వహించారు. సీఎంగా లింగంపల్లి శివ, విద్యాశాఖ మంత్రిగా చింతల శ్రీనిధి, కలెక్టర్‌గా చైత్ర డీఈఓగా మనీషా, ఎంఈఓగా నరేష్ తమ ప్రతిభను చూపారు. ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి బాలునాయక్, సర్పంచ్ తుమ్మ దుర్గమ్మ, ఎస్ఎంసీ చైర్మన్ సుమలత, ప్రధానోపాధ్యాయులు సక్రు నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

ఆదివారం 05 మార్చి 2023

ఘనంగా 16 రోజుల పండుగ

నవతెలంగాణ-కేతపల్లి

కేతేపల్లి మండలంలో ఇనుపాముల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ పచ్చల పార్వతి సోమేశ్వర స్వామి దేవాలయంలో శనివారం పార్వతీ పరమేశ్వరుల 16 రోజుల పండుగ కార్యక్రమం కనుల పండుగ జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కానుగు యాదగిరిగౌడ్ దంపతులు, సర్పంచ్ జాల వెంకట్ రెడ్డి దంపతులు, ధర్మకర్తలు పాశం లలిత ప్రభాకర్‌రెడ్డి, బత్తుల సత్యనారాయణరెడ్డి దంపతులు నిరంజన్‌యాదవ్, లింగయ్య, బత్తుల సంజీవరెడ్డి దంపతులు, బత్తుల వేణుమాధవ్‌రెడ్డి దంపతులు, బత్తుల నరసింహారెడ్డి దంపతులు, బత్తుల శేఖర్‌రెడ్డి, శేషు గోని వెంకన్నగౌడ్, గునుగుంట్ల సైదులుగౌడ్, కానుగు బాలు, పూజారి వేణుశర్మ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

- ప్రజా సమస్యల కంటే మతచిచ్చు రేపడమే బీజేపీ లక్ష్యం
- సీపీఐ(ఎం) కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-చౌటుప్పల్



రాష్ట్రాల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని సీపీఐ(ఎం) కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ మున్సిపల్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గవర్నర్ వ్యవస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాలు అమలుకాకుండా ఆటంకాలు కల్పిస్తుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం ఫెడరల్ వ్యవస్థను సైతం ధ్వంసం చేస్తుందని తెలిపారు. ప్రజా సమస్యల కంటే మత చిచ్చు రేపడమే బీజేపీ లక్ష్యమన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి సామాన్య ప్రజల నడ్డివిరుస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించేందుకు ప్రజలు సిద్ధం కావాలన్నారు. బీజేపీ అప్రజాస్వామిక విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 17 నుండి చేపట్టే జనచైతన్యయాత్రలో ప్రసంగాలతోపాటు విస్తృతంగా ప్రచారం చేస్తామన్నారు. 17న వరంగల్‌లో మొదటి యాత్రకు ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి హాజరై ప్రారంభిస్తారని, ఈ నెల 23న అదిలాబాద్‌లో రెండో యాత్రను ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు ప్రారంభిస్తారని, ఈ నెల 24న నిజామాబాద్‌లో మూడో యాత్రను పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు విజయరాఘవన్ ప్రారంభిస్తారని, 29న హైదరాబాద్‌లో ముగింపు సభకు ప్రకాశ్ కారత్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, రాష్ట్రకమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా, జిల్లాకమిటీ సభ్యురాలు అవ్వారి రామేశ్వరి, మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, నాయకులు బత్తుల దాసు, గోశిక స్వామి, ఉష్కాగుల శ్రీనివాస్, రమేశ్, కామిశెట్టి ప్రభాకర్, చీకూరి ఈదయ్య, బొడ్డు రాజు, మొగుదాల రాములు, గోశిక కరుణాకర్, దేప రాజు, చప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, నెల్లికంటి నర్సింహా పాల్గొన్నారు.

పరీక్షలంటే భయం వీడాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ-భువనగిరి



ప్రతి సబ్జెక్టులో తగిన సమయం కేటాయించి ఉత్తమ ఫలితాలు సాధించాలని, పరీక్షలు అంటే భయం వీడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పదవ తరగతి విద్యార్థులకు సూచించారు.శనివారం పట్టణంలోని వైఎస్ఆర్ గార్డెన్ లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో " స్ట్రెస్ మేనేజ్మెంట్ టు స్కోర్ బెటర్' పేరుతో వార్షిక పరీక్షలు రాయబోయే విద్యార్థులకు మనోవికాస శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువులో శ్రద్ధవహించాలని, పరీక్షలంటే భయం వీడాలని, అన్ని సబ్జెక్టు లకు తగిన సమయం వెచ్చించి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా విద్యా శాఖ అధికారి మాట్లాడుతూ, విద్యార్థులు పాఠశాలల్లో ప్రత్యేక తరగతులలో శిక్షణ పొందుతూ వారాంతపు, ప్రీ ఫైనల్ పరీక్షలు రాసారని, అన్ని సబ్జెక్టులలో మంచి మార్కులు సాధించేటందుకు చక్క ప్రణాళిక ఏర్పరచుకోవాలని సూచించారు. వ్యక్తిత్వ వికాస నిపుణలు, ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ సి. వీరేందర్ విద్యార్థులతో ముచ్చటిస్తూ, పరీక్షలో ఎక్కువ మార్కులు సాధించేందుకు విద్యార్థులు అనుసరించదగిన విధానాలు, సమయపాలన, నిర్దేశిత గమ్యం చేరేందుకు సమయపాలన, ప్రణాళికలు రూపొందించుకోవాలని, విద్యార్థులు పరీక్షా సమయంలో ప్రణాళికా బద్ధంగా చదువుతూ సమయం కేటాయించుకొని మంచి మార్కులు సాధించి ఉత్తమ విద్యార్థులుగా రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీసీఈబీ సెక్రెటరీ పాండునాయక్, ఏసీజీఈ కృష్ణారెడ్డి, మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రంగరాజన్, వివిధ ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు వెల్లంకి గ్రామానికి మంత్రి జగదీశ్ రెడ్డి రాక

- ఎడ్ల సుదర్శన్ రెడ్డి తన సొంత నిధులతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించనున్న మంత్రి

నవతెలంగాణ- రామన్నపేట



రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆదివారం మండలంలోని వెల్లంకి గ్రామంలో పర్యటించనున్నారు. మండలంలోని వెల్లంకి గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి తండ్రి యెడ్ల సుదర్శన్ రెడ్డి - జయమ్మ లు తమ రూ.70 లక్షలు సొంత నిధులతో వారి తల్లిదండ్రులు ఎడ్ల వెంకట్ రెడ్డి - పార్వతమ్మ స్మారకార్థం నిర్మించిన నూతన గ్రామపంచా యతీ భవనాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రారంభించనున్నారు. శనివారం సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ రెండు అంతస్తులతో ఉన్న నూతన గ్రామపంచాయతీ భవనంలో గ్రౌండ్ ఫ్లోర్లో సర్పంచ్‌కు, పంచాయతీ కార్యదర్శికి వేర్వేరు గదులతోపాటు స్టోర్ రూం, కంప్యూటర్ రూం, మినీహాల్ ఉన్నాయని తెలిపారు. మొదటి అంతస్తులో పాలకవర్గం సమావేశ మందిరం, గ్రామసభ నిర్వహణకు విశాలమైన హాల్, అతిథులు బస చేయడానికి విశ్రాంతిగదిని కూడా నిర్మించినట్టు తెలిపారు. ఈ భవనంలో అన్ని వసతులు ఉన్నాయన్నారు. స్వయం సమృద్ధి వసతుల కల్పనలో



వెల్లంకి గ్రామం నేషనల్ పంచా యతీ అవార్డు కోసం నామినేట్ అయ్యిందని తెలిపారు. కార్పొరేట్ భవనాలకు దీటుగా గ్రామప ంచాయతీ భవనాన్ని నిర్మించి రాష్ట్రం లోనే వెల్లంకి గ్రామపం చాయతీని ఉన్నతంగా నిలపడం పట్ల గ్రామ ప్రజలు సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, ఎడ్ల సుదర్శన్ రెడ్డి లను ఈ సందర్భంగా అభినందించారు.

అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలి



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలోని అభివృద్ధి సంక్షేమ పథకాలను పటిష్టమైన ప్రణాళికతో అమలు చేస్తున్నామని కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి అలాగే పథకాల అమలు తీరును జిల్లాకు విచ్చేసిన యూనియన్ సర్వీస్‌కు చెందిన ఐఎస్ఎస్ఐఈఎస్ ట్రైనీస్‌లకు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకాలను జిల్లాలో ఆయా శాఖల ద్వారా ఒక నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం అమలు చేస్తున్నామన్నారు.మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ,రైతుబంధు, దళితబంధు, పల్లెప్రకృతివనాలు, హరితహారం, కంటివెలుగు, మనఊరు-మనబడి కార్యక్రమాల అమలు తీరును వివరించారు.అంతేగాక పల్లెలు పట్టణాలకు దీటుగా అభివృద్ధిలో నిలుస్తున్నాయని, మిషన్ భగీరథ ద్వారా అన్ని అవాస ప్రాంతాలలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరందిస్తున్నామన్నారు.జిల్లాలో గణనీయమైన వరిపంట సాగవుతుందన్నారు.అలాగే ఆయిల్‌ఫామ్ పంటసాగుకు అధికప్రాధాన్యత కల్పిస్తూ పంటసాగు విధానంపై రైతువేదికల ద్వారా అవగాహన కల్పిస్తూ ఈ ఆర్థికసంవత్సరంలో 10 వేల ఎకరాలలో సాగులక్ష్యం పెట్టుకున్నామన్నారు.ఇప్పటికే 1452 ఎకరాలలో ఆయిల్‌ఫామ్ సాగవుతుందన్నారు.అన్ని గ్రామపంచాయతీలలోని నర్సరీలలో ప్రతి హరితహారం కార్యక్రమంలో నిర్వహణలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాల మేరకు మొక్కలను నాటడం, జిల్లాను పచ్చని తివాచిగా మార్చేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నామని తెలిపారు.అనంతరం సంక్షేమపథకాల అమలుతీరును వెబెక్స్ ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పాటిల్ హేమంతకేశవ్, ఎస్.మోహన్‌రావు,జెడ్పీ సీఈఓ సురేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు డబ్బికార్

నవతెలంగాణ-మిర్యాలగూడ

అర్హులందరికీ డబుల్ బెడ్ ఇండ్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు 560 ఉంటే 12,436 దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిశీలించడంలో అధికారుల విఫలం చెందారన్నారు. వచ్చిన దరఖాస్తులను క్షేత్రశాలలో పరిశీలన జరపకుండా అనర్హులకు అర్హులుగా గుర్తించాలని చెప్పారు. అర్హుల జాబితా వెలబడిన తర్వాత తిరిగి దరఖాస్తు తీసుకోవడం వాటిని సమగ్రంగా విచారించకపోవడంతో అనర్హుల పేర్లు డ్రాలో వచ్చాయని చెప్పారు. నిజమైన అర్హులకు అన్యాయం జరిగిందన్నారు. చాలామంది పేదలు పట్టణంలో నివసిస్తున్నారని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాకపోవడంతో అన్యాయం జరిగిందన్నారు. ఎంపికైన లబ్ధిదారుల విషయంలో అధికారులు సమగ్ర విచారణ జరపాలని సూచించారు. దరఖాస్తులను రీ సర్వే చేయాలని కోరారు. అరులైన వారందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అవసరం అనుకుంటే ప్రభుత్వం స్థలాలను కొనుగోలు చేసి పేదలకు పంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, పరుశురాములు, ఆయూబ్, పోలేబోయిన వరలక్ష్మి, తిరుపతి రామ్మూర్తి, చెనగని యాదగిరి, రామారావు, ఆకారపు రాములు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మాణిక్ రెడ్డిని గెలిపించండి

నవతెలంగాణ - భువనగిరి

మహబూబ్నగర్- రంగారెడ్డి- హైదరాబాద్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు బలపరిచిన యుటిఎఫ్ అభ్యర్థి పాపన్న గారి మాణిక్ రెడ్డి భువనగిరిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యారంగా ఉపాధ్యాయ అధ్యాపక అంశాలపై చట్టసభల్లో ప్రశ్నించే గొంతుకను ఎన్నుకోవాలన్నారు, విద్యారంగ సమస్యల పరిష్కారంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో, ప్రజా ఉద్యమాలకు బాసటగా ఉంటూ సమస్య పరిష్కారంలో రాజీలేని పోరాటం చేస్తానని తెలిపారు. ఈ నెల13న జరిగే ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను, అధ్యాపకులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల యాదయ్య, జిల్లా కార్యదర్శిలు మెతుకు సైదులు, కే రాజగోపాల్ ,ఎస్ సుధర్మారెడ్డి, ఈ సరోజ, బి నర్సిరెడ్డి పి మురళి, ఎస్ సత్తిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, డి శంకరయ్య వెంకట్ రెడ్డి ,ఎల్ల స్వామి, ఎస్ విజయలక్ష్మి శ్రీదేవి ,రమాదేవి ,సువర్ణ పాల్గొన్నారు.

హిందుత్వానికి ఏ ఒక్కరూ ఛాంపియన్ కాదు

- రాజకీయాలలోకి చేర్చి గౌరవాన్ని దిగజార్చొద్దు
- భారతీయ విలువలు అంటేనే హిందుత్వం
- నక్షత్రాలను బట్టే పంచాంగం
- మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



హిందుత్వానికి ఏ ఒక్కరో ఛాంపియన్ కాదని విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి స్పష్టం చేశారు. హిందుత్వాన్ని రాజకీయాలలోకి దూర్చి కొందరు హిందుత్వ గౌరవాన్ని దిగజారుస్తున్నారని విమర్శించారు. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోనీ వేద పాఠశాల ప్రాంగణంలో తెలంగాణా వైదిక బ్రాహ్మణ సంఘం, దేవాలయ దీప, ధూప మత్తైక అర్చక ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ శోభాక్రుత్ కాల నిర్ణయ ప్తఆమ్(పంచాంగం) గాన్ని మంత్రి జగదీశ్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ చెట్టుపేరు చెప్పుకుని కాయలు అమ్మే వారు ఇటువంటి కుట్రలకు తెర లేపుతున్నారన్నారు. భారతీయ విలువలు అంటేనే హిందుత్వానికి ప్రతీక అని కొనియాడారు. వేల సంవత్సరాల నుండే ఇది విరాజిల్లుతుందన్నారు. మానవ సమాజం మొదలైన రోజు నుండే భారతదేశంలో విలువలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. పాచ్ఛత్య పోకడలు పోయిన వారు కుడా కాల క్రమంలో సనాతన హిందు విలువలకు పెద్ద పీట వేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.నక్షత్రాలలో జరుగుతున్న మార్పులను పట్టే పంచాంగం రూపొందించడం భారతీయ సమాజంలో అనాదిగా వస్తుందాన్నారు.వాటిని శాస్త్రీయంగా అధ్యయనం చేసిన మీదటనే కాల నిర్ణయంతో పాటు భూత భవిష్యత్ వర్తమాన కాలలను నిర్దేశిస్తారన్నారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలినాళ్లలో ఇక్కడ వేదపాఠశాల నెలకొల్పడం జరిగిందన్నారు. శాశ్వతమైన భవనాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలాచారి, నల్లగొండ, కోదాడ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి,బొల్లం మల్లయ్య యాదవ్,మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ గురుకుల పాఠశాల హాస్టల్ తనిఖీ



నవతెలంగాణ- ఆలేరు టౌన్

ఆలేరు పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాల హాస్టల్‌ను శనివారంరాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తనిఖీ చేశారు. వసతి గృహం లోని ప్రతి ఒక్క విద్యార్థిని పిలిచి అటెండెన్స్ తీసుకొని, వసతి గృహంలో భోజన వసతిని ఇతర వసతులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విప్పు సందర్శించిన సమయంలో వార్డెన్ సోనీ యాదగిరిగుట్ట వసతి గృహంలో ఇన్‌చార్జిగా ఉన్నందున అక్కడికి వెళ్లారని విద్యార్థులు తెలిపారు. విద్యార్థులకు సమ యానుగుణంగా సాయంత్రం నాలుగు గంటలకు పెట్టాల్సిన అల్పాహారం పెట్టకోవడంతో హాస్టల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలకు సమయానికి భోజనం పెట్టాలని తెలియజేశారు.40 మంది విద్యార్థులకు గాను వసతి గృహంలో 22 మంది మాత్రమే ఉన్నారని, వంటశాలను పరిశీలించి శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య , సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలకు పాల్పడితే శిక్షలు తప్పవు

- ఎస్పీ రాజేంద్ర ప్రసాద్

నవతెలంగాణ-సూర్యాపేట



నేరాలకు పాల్పడే వారికి శిక్షలు పడాలని, శిక్షలు అమలులైతేనే నేరాలు తగ్గుతాయని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు.కోర్టు విధుల నిర్వహణ, కేసుల్లో నేరస్థులకు శిక్షల అమలు, కోర్టు అధికారులతో సమన్వయం అనే అంశాలపై శనివారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర స్థాయిలో కోర్టు డ్యూటీ ఫంక్షనల్ వర్టికల్ పనిచేసే భాగాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు.కోర్టు డ్యూటీ విధుల నిర్వహణలో కోర్టు డ్యూటీ సిబ్బంది, సంబంధిత ఫంక్షనల్ వర్టికల్ అధికారి ప్రణాళికతో ముందుకు వెళ్లాలని కోర్టు అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు.కోర్టులో ఉన్న కేసులను శిక్షలు పడేలా ప్రణాళిక చేసుకోవాలని పేర్కొన్నారు.ముందుగా కేసులను విరివిరిగా ఎంపిక చేసుకోవాలని, సాక్షాలు ఆధారాలు బలంగా ఉన్న కేసుల్లో, ఎంపిక చేసుకున్న కేసుల్లో బాధితులను, సాక్షులను చైతన్యపరిచి సాక్షాలను చెప్పే విధంగా వారికి సూచనలు ఇవ్వాలన్నారు. కేసుల్లో నేరస్తులకు శిక్షణ పెరగాలంటే ప్రతి కేసును లోతైన విచారణ చేయాలని సూచించారు. వేగవంతమైన దర్యాప్తు చేయాలని, సాక్షాలను, ఆధారాలను, టెక్నికల్ ఆధారాలను అన్నింటిని జోడించాలని తెలిపారు. కోర్టు అధికారులతో సమన్వయం గా పని చేయాలని సకాలంలో సాక్షులను, బాధితులను కోర్టులో హాజరు పరచాలని పేర్కొన్నారు. హత్య కేసులు, హత్యా ప్రయత్నాలు,లైంగికదాడులు, దొంగతనాలు, ఫోక్సో కేసులు, చీటింగ్, హింస కేసులలో త్వరగా శిక్షలు పడేలా పని చేయాలన్నారు.శిక్షల శాతం పెరిగితే నేరస్తులు నేరాలు చేయడానికి వెనకాడుతారని తద్వారా నేరాల సంఖ్య తగ్గుతుందన్నారు.ఈ సమావేశంలో డీఎస్పీలు నాగభూషణం, వెంకటేశ్వర్‌రెడ్డి, డీసీఆర్బీ డీఎస్పీ రవి, సీఐ సోమ్‌నారాయణ్‌సింగ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ నర్సింహా, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్, సీఐలు ఆంజనేయులు, ప్రసాద్, రామలింగారెడ్డి, రాజేష్, కోర్టు డ్యూటీ పోలీసు సిబ్బంది, కోర్టు లైసెన్ అధికారులు, ఐటీ కోర్, డీసీఆర్బీ ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

నీటి కోసం అల్లాడుతున్న గ్రామస్తులు




నవతెలంగాణ- కోదాడరూరల్

అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో 3,4 వార్డులలో గ్రామపంచాయతీ నీరు రాకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆ వార్డు ప్రజలు ఆరోపించారు. ఈ మేరకు శనివారం ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు మాట్లాడుతూ... పది రోజుల నుండి నీరు రాకపోవడంతో అవస్థలు పడుతున్నామన్నారు. చుట్టుపక్కల కూడా ఎక్కడ బోరింగ్ లేకపోవడంతో నీటి కోసం హరిగోసపడుతు న్నారు.అసలు వేసవికాలం కావడంతో నీటి వాడకం ఎక్కువగా ఉండటం, పశువులకు నీళ్లు పెట్టడానికి కూడా నీళ్లు దొరకని పరిస్థితి ఉందన్నారు. అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ గ్రామ ప్రధానకార్యదర్శి షేక్ సుభాని మాట్లాడుతూ డ్రయినేజీ నుండి దుర్వాసన వెదజల్లుతున్న పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.అధికారులకు చెప్పినా ఫలితం లేదన్నారు.డ్రయినేజీలోని బురదను, పూడికను తీయాలన్నారు.ఇదిలా ఉంటే గ్రామంలో నీటి కోసం వేసిన పైపులైన్లు అనేక ఏండ్లు కావడంతో, మిషన్ భగీరథకు లింక్ చేసి నీటిని విడుదల చేసిన పైపులు ఎక్కడకక్కడ పగిలిపోతున్నాయన్నారు.అందుకే కొన్ని వార్డులలో నీరు వస్తున్న, మరికొన్ని వార్డులలో నీరు అందడం లేదని తెలుస్తుంది.

మూసీకాల్వ బ్రిడ్జిపై గోడను నిర్మించాలి

నవతెలంగాణ- వలిగొండ



మండలకేంద్రంలోని సాయి నగర్ కాలనీలో గల మూసీ కాల్వ బ్రిడ్జిపై గోడను నిర్మించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య డిమాండ్ చేశారు . శనివారం ఆ పార్టీ వలిగొండ మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమం నిర్వహించారు.ప్రజా సమస్యలపై సర్వే చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం స్థానిక అధికారులు ప్రజా ప్రతినిధులు 15 ఏండ్లుగా సాయి నగర్ కాలనీకి పోయే మార్గంలో ఉన్న మూసీ కాల్వ బ్రిడ్జిపై గోడను నిర్మించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. పట్టణంలోని అనేకమంది పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారికి ఇండ్లు, స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్,చీర్క శ్రీశైలం రెడ్డి,కల్కురి రామచందర్,పట్టణ కార్యదర్శి గార్దసు నర్సింహ,మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకట్ రెడ్డి,దుబ్బ లింగం,గాజుల అంజనేయులు, మొగిలిపాక గోపాల్,కందాడి సత్తి రెడ్డి,బుగ్గ చంద్రమౌళి,దొడ్డి భిక్షపతి,వలుసం లింగం, తదితరులు పాల్గొన్నారు .

ముగిసిన గణితశాస్త్రం జాతీయ సెమినార్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి: మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం గణితశాస్త్రం ఆధ్వర్యంలో జరిగిన రెండు రోజుల జాతీయ సెమినార్ శనివారం ముగిసింది. ఈ ముగింపు సమావేశంలో ప్రొఫెసర్ బీసీ. ప్రసన్నకుమార్ మ్యాథమెటికల్ అప్లికేషన్స్ ఇన్ న్యూరల్ నెట్వర్క్, ప్రొఫెసర్ బీజీ. గిరీష మ్యాథమెటికల్ అప్లికేషన్స్ ఇన్ హీట్ ట్రాన్స్ఫర్, డాక్టర్ ఎం. జ్ఞానేశ్వర్‌రెడ్డి మ్యాథమెటికల్ అప్లికేషన్స్ ఇన్ నానో ఫ్లూయిడ్స్ అంశాలపై ప్రసంగించారు. రెండవ రోజు సెమినార్‌లో 8 మంది పరిశోధకులు తమ పరిశోధనా పత్రాలను సమర్పించారు. అనంతరం అభ్యర్థులకు సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్ ఆచార్య అన్నపూర్ణ, ఆర్ ఎస్. బుట్టి, సెమినార్ డైరెక్టర్ డాక్టర్ హైమావతి, డాక్టర్ జీ.ఉపేందర్‌రెడ్డి, డాక్టర్ మద్దిలేటి, డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ ఎస్.కిరణ్ కుమార్, రామచంద్రు తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-డిండి

డిండి ముదిరాజ్ సంఘం నూతన కమిటీని స్థానిక ముదిరాజ్ సంఘం భవన్ లో మాజీ అధ్యక్షులు గిరమోని శ్రీనివాసులు అధ్యక్షత ఏర్పాటు చేసిన సర్వసభ సమావేశంలో నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పోలం శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు తవిటి సుధాకర్, కటికర్ల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి బల్మూల ప్రేమ్ కుమార్, కోశాధికారి పోలం మల్లేష్, సహాయ కార్యదర్శి నూకం శ్రీనివాసులు, ఆడిటర్స్ పోలం సురేష్, బల్మూరి సాయిబాబు, సలహాదారులు పోలం లక్ష్మణ్, బల్ముల తిరుపతయ్య, గుడి రాములు, పోలం కృష్ణయ్య, గెరమోని శ్రీనివాసులు, మేకల కాశన్న తవిటి సైదులు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి

• సీపీఐ(ఎం), ఐద్వా ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-మిర్యాలగూడ


మిర్యాలగూడ

పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఐ(ఎం), ఐద్వా ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని హౌసింగ్ బోర్డ్‌లో కట్టెల పొయ్యి పెట్టి వంట చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక మార్లు గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై భారం మోపిందని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి రాకముందు గ్యాస్ ధర 400 రూపాయలు ఉండేదని, ఆ సమయంలో బీజేపీ వాళ్ల ధరలు పెరుగుతున్నాయని పెద్ద ఎత్తున ఆందోళన చేశారని, ఇప్పుడు బీజేపీ ప్రభుత్వంలో గ్యాస్ ధర 1200 రూపాయలకు చేరిందని తెలిపారు. సామాన్యులు, పేద తరగతి ప్రజలు అంత ధర వెచ్చించి గ్యాస్ కొనుక్కోలేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదవాడికి కూలి రేట్లు పెరగకపోయిన నిత్యావసర ధరలు పెరిగిపోవడం వల్ల పేదవారి జీవనం కష్టతరంగా నడుస్తుందని చెప్పారు. ఈశాన్య రాష్ట్రాల్లో ఎన్నికలు పూర్తికాగానే ఒక్కసారిగా 50 రూపాయలు ధర పెంచడం ఏమిటి అని ప్రశ్నించారు. పేద ప్రజలపై భారాలు మోపి సంపన్నులకు రాయితీలు కల్పిస్తున్న ఈ ప్రభుత్వానికి ప్రజలందరూ ఏకమై రానున్న ఎన్నికల్లో బీజేపీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, ఆకారపు రాములు, రామారావు అరుణ, కౌసల్య, నిర్మల, పద్మ తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని యాదిగిరిపల్లి గ్రామంలో నిరసన...


యాదిగిరిపల్లి గ్రామంలో..

బీజేపీ ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలంలోని వివిధ గ్రామాలలో శనివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రవి నాయక్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు కన్నెకంటి రామకృష్ణ, శాఖ కార్యదర్శి కన్నకంట సీతారాములు, రామాచారి, నరేష్, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి :

మండల కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచిన కారణంగా కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా శనివారం


మాడుగులపల్లి

నిరసన కార్యక్రమం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సహాయ కార్యదర్శి శ్రీకర్, మండల కమిటీ సభ్యులు వెంకటాచారి, విష్ణుమూర్తి, రైతు సంఘం నాయకులు మల్లారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బొంగర్ల వెంకటయ్య, పార్టీ నాయకులు సైదులు, నారాయణరెడ్డి, నాగయ్య, ఎల్లయ్య, రవి, రాజు, యాదయ్య, లక్ష్మి,ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

గంట నర్సిరెడ్డి మృతికి సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కమిటీ సంతాపం

నవతెలంగాణ-నల్లగొండ



యూటీఎఫ్ జిల్లా నాయకులు, విశ్రాంత ఉపాధ్యాయులు గంట నర్సిరెడ్డి శనివారం సాయంత్రం హైదరాబాద్‌లో మరణించారు. ఆయన మృతికి సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కమిటీ తీవ్ర సంతాపం ప్రకటిస్తుందని జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి శనివారం ఒక పట్టణంలో తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.

టీచర్లతో సమానంగా అంగన్‌వాడీలకు వేతనమివ్వాలి

•సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్



అంగన్‌వాడీ ఉద్యోగులకు ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా వేతనం ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు. శనివారం అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 70 వేల మంది అంగన్‌వాడీలు 40 ఏండ్లుగా సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. వీరికి కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధ సౌకర్యాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్ర ప్రభుత్వాలు వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాయని గుర్తుచేశారు. పశ్చిమబెంగాల్, కేరళ తదితర రాష్ట్రాలలో రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, పండుగ బోనస్ సౌకర్యాలు కల్పిస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అంగన్‌వాడీ వర్కర్స్‌కు ఉపాధ్యాయులతో సమానంగా వేతనం కల్పిస్తామని ఇచ్చిన హామీని నేటికి నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు.



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ వర్కర్ల కోసం ప్రవేశపెట్టిన యాపులతో వారికి పని భారం పెరిగిందని వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఒంటెపాక వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ వర్కర్స్ పాల్గొన్నారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్ యూనియన్ నకిరేకల్ ప్రాజెక్టు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా పొడిచేటి నాగమణి, ఉపాధ్యక్షులుగా కే.ఇందిరా, సీహెచ్ సుభాషిని, బీ. వెంకటమ్మ, ప్రధాన కార్యదర్శిగా ఎస్.లక్ష్మి, సహాయ కార్యదర్శిగా చెట్టుపల్లి జయమ్మ, లూర్దు మేరీ, యాదమ్మ, ప్రచార కార్యదర్శిగా పదనమ్మ, కే.సూర్య కళ, సాంస్కృతిక కార్యదర్శిగా టీ.పద్మ, అన్నపూర్ణ, కోశాధికారిగా ఒంటెపాక లలితను ఎన్నుకున్నారు.

ఏప్రిల్ 14 లోగా అంబేద్కర్ విగ్రహాన్ని పునర్ ప్రతిష్టించాలి

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

నల్లగొండ పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులలో భాగంగా తొలగించిన అంబేద్కర్ విగ్రహాన్ని వచ్చే ఏప్రిల్ 14వ తేదీలోగా పునర్ ప్రతిష్టించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొండేటి శీను, పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహాన్ని పునర్ ప్రతిష్టించాలని కోరుతూ శనివారం జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహని పట్టణంలోని భాస్కర్ టాకీస్ చౌరస్తాలో 1981లో ప్రతిష్టించారని పేర్కొన్నారు. రోడ్డు వెడల్పులో భాగంగా విగ్రహాన్ని తొలగించారని, తామెంతో ఆరాధ్య దైవంగా భావించే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం తొలగించి చాలా రోజులు గడుస్తున్నప్పటికీ నేటికీ అక్కడ నిర్మాణం చేపట్టకపోవడం బాధాకరమని ఆవేదన చెందారు. అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్లు పట్టించుకోకపోవడం అనేది కనబడుతుందన్నారు. వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి రోజు నాటికి పునర్ ప్రతిష్టించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో రెమిడాల పరుష రాములు, పెరిక విజయ్ కుమార్, బొల్లు రవీందర్ కుమార్, జిట్టా నగేష్, బోట్ల శివకుమార్, కోడి రెక్క రాధిక తదితరులు ఉన్నారు.

తెలంగాణ బచావో పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నకిరేకల్



ఈనెల 10న జరిగే తెలంగాణ బచావో సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ జన సమితి నియోజకవర్గ కన్వీనర్ పులి పాపయ్య కోరారు. శనివారం పట్టణంలో ఆ పార్టీ నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం తెలంగాణ బచావో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా ఉపాధ్యక్షులు సాతిరు యాదయ్య జిల్లా నాయకులు గడుసు శ్రీనివాస్‌రెడ్డి, ఎరుకల మల్లేష్‌గౌడ్, సుంకర బోయిన మహేష్, నూక మల్లేష్ పాల్గొన్నారు.

8న ఆరోగ్య మహిళ కేంద్రాల ఏర్పాటు

•ప్రతి మంగళవారం పరీక్షలు

•రెండు లక్షల మందికి సీపీఆర్ శిక్షణ

•650 కోట్ల వడ్డీ లేని రుణాలు విడుదల

•మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



మహిళలు వ్యాధుల బారిన పడకుండా ముందస్తుగా పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందించేందుకు ప్రభుత్వం మార్చి 8 న మహిళా దినోత్సవం నాడు వంద ఆరోగ్య మహిళ కేంద్రాలను ప్రారంభిస్తుందని, ప్రతి మంగళవారం ఈ కేంద్రాలలో మహిళలకు పరీక్షలు నిర్వహించి తదుపరి చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శనివారం మంత్రి హరీశ్‌రావు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారిలతో కలిసి ఆరోగ్య మహిళ, సీపీఆర్ శిక్షణ, కంటి వెలుగు, వడ్డీ లేని రుణాలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు, సీఎస్ శాంతికుమారి మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి, ఎస్పీ అపూర్వరావు, అదనపు ఎస్పీ కేఆర్‌కే.ప్రసాదరావు, అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావు, జడ్పీటీసీ ఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి, గృహ నిర్మాణ పీడీ రాజ్‌కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కొండల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన ధరలకనుగుణంగా మెస్‌చార్జీలు పెంచాలి

●బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

మంత్రివర్గ ఉప సంఘం చేసిన సిఫార్సులపై ముఖ్యమంత్రి కేసీఆర్ కలగజేసుకొని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడారు. రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ళు, విద్యార్థుల మెస్ చార్జీలను 25 శాతం పెంచాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయించడం హర్షణీయమైనప్పటికీ, వీరి నిర్ణయం "గుడ్డిలో మెల్ల లాగ "ఉందని ఆయన అభిప్రాయం తెలిపారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను,ఇతరాత్ర ఖర్చులను పరిగణలోకి తీసుకోకుండా మంత్రివర్గ ఉప సంఘం శాస్త్రీయంగా చర్చించకుండా ఇరవై ఐదు శాతం ప్రతిపాదన చేయడం చాలా దురదృష్టకరమన్నారు. 100 శాతానికి ధరలు పెరిగితే కేవలం 25శాతం మాత్రమే పెంచుతామనడంలో ఎలాంటి హేతుబద్ధత లేదన్నారు. సంక్షేమ హాస్టల్లో గురుకుల పాఠశాలలో ఉండే విద్యార్థుల పాకెట్ మనీ, కాస్మోటిక్ చార్జీలను కూడా పెంచాలని కోరారు. మేస్ చార్జీల పెంపులో డే స్కాలర్ విద్యార్థులను విస్మరించడం ప్రభుత్వానికి తగదన్నారు. స్కాలర్ షిప్‌లు, సంక్షేమ హాస్టల్ విద్యార్థులతో పాటు డే స్కాలర్ విద్యార్థులను కూడా పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట బంటు వెంకటేశ్వర్లు, చేగొండి మురళియాదవ్, మల్లికంటి వెంకటయ్య, సంజీవ్, వంశీ, గోపి, సాయి, అనిల్, వేణు, అంజియాదవ్, నాగరాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ సంస్కృతిని కాపాడుదాం

●కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దుబ్బాక నర్సింహారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ


ప్రస్తుతం మారుతున్న సమాజంలో సాంస్కృతిక కళలను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుబ్బాక నర్సింహారెడ్డి అన్నారు. శనివారం నల్లగొండలోని ఎన్‌జీ కళాశాల మైదానంలో జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కోలాటం, ముగ్గులు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. గ్రామీణ కళలు మానసిక ప్రశాంతతతోపాటు, ఆరోగ్యంగా ఉండటానికి దోహద పడతాయన్నారు. నేటి ఆధునిక కాలంలో గ్రామీణ కళలు అంతరించిపోయే ప్రమాదం ఉందని, ప్రతీఒక్కరూ వీటిపట్ల అవగాహన పొందాలన్నారు. ఏ రంగంలో చూసినా మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడుతున్నారని అన్నారు. నల్లగొండ నియోజకవర్గం నుండి సుమారు 70 టీమ్‌ల కళాబృందాలు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, ఉత్తమ ప్రతిభ కనబర్చిన టీమ్‌కు పారితోషికం అందిస్తామన్నారు. నాలుగు రోజులపాటు కోలాటం, ముగ్గులపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు ఈనెల 8న జరగబోయే మహిళా దినోత్సవం నాడు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, ఎంపీపీ సుమన్, వైస్ ఎంపీపీ పరమేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ సరస్వతి, ఎంపీటీసీ రత్నమాల, భాగ్య, హారతిరెడ్డి, అప్సర్, అరుణారెడ్డి, సునీత, జయమ్మ,, మాజీ కౌన్సిలర్ కవిత, కౌన్సిలర్ బొజ్జ శంకర్, అల్లి సుభాష్ యాదవ్, చిన్నాల జానయ్యయాదవ్, గణేష్, లింగస్వామి, జాన్‌రెడ్డి, పనస శంకర్, నర్సింహా, పాండు, పగిళ్ళ రాజు, పుట్ట కోటయ్య వివిధ ప్రాంతాలనుండి వచ్చిన కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

డీబీసీడీఓని తక్షణమే సస్పెండ్ చేయాలి

●ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంత్రికి వినతి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

డీబీసీడీఓని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని టీఎన్‌జీవోస్ భవన్‌లో విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డికి శనివారం వినతి పత్రం అందజేశారు. అనంతరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ మాట్లాడారు. కలెక్టర్ కార్యాలయంలో వున్న బీసీ సంక్షేమశాఖలో మరో అవినీతి తిమింగలం బయట పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి, వెనుకబడిన తరగతుల విద్యార్థులుండే బీసీ సంక్షేమ వసతి గృహాలు జిల్లాలో సుమారు 42 ఉన్నాయని, 4,200మంది వసతి గృహాల్లో ఉండి చదువుకుంటున్న విద్యార్థులకు ప్రభుత్వం కనీసం మౌళిక సదుపాయాలను కల్పించాలని పేద, మధ్యతరగతి విద్యార్థుల చదువులపై శ్రద్ర పెట్టాలని ప్రభుత్వం చూస్తుందన్నారు. హాస్టల్లో విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు, శానిటేషన్, త్రాగు నీటి అదనపు ఖర్చుల కోసం ప్రభుత్వం అందించే సాయం పక్కదారి పడుతున్నాయని పేర్కొన్నారు.



దీనివలన సంక్షేమ వసతి గృహాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని తెలిపారు. ఇలాంటి అవినీతి అధికారులు వుండడం కారణంగానే సరైన వసతులు లేకపోవడంతో హాస్టల్‌లో విద్యార్థుల సంఖ్య తగ్గుతుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనే ఈ స్థాయిలో అవీనితి జరుగుతుంటే కిందిస్థాయిలో ఏవిధంగా అవినీతి జరుగుతోందో అన్నారు. ఈ అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టి తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ డిమాండ్ చేశారు. లేనీపక్షంలో నల్లగోండ జిల్లా వ్యాపంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోరె రమేష్, రవిందర్, లక్ష్మణ్, సైదా తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యతోనే పాఠశాల అభివృద్ధి

●మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన డీఈఓ బిక్షపతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రజల భాగస్వామ్యంతోనే పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి తెలిపారు. శనివారం మధ్యాహ్న భోజన నిర్వహణపై సామాజిక తనిఖీలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బకల్వాడ నందు విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాఠశాల యాజమాన్య కమిటీ వారు తరచుగా పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజన నిర్వహణ, విద్యార్థుల అభ్యసన స్థాయి, ప్రగతి, హాజరు శాతం పెంచడం, పాఠశాల మౌలిక వసతుల కల్పనకు సూచనలు సలహాలు ఇవ్వాలని పేర్కొన్నారు. విద్యాశాఖ ఆదేశానుసారం జిల్లాలో ప్రాథమిక పాఠశాల దామరచర్ల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బకల్వాడ నందు సామాజిక తనిఖీ బృందాలతో సమాచారం సేకరిస్తున్నామని, మధ్యాహ్న భోజన నిర్వహణలో ఎటువంటి లోపాలున్న ఉపేక్షించబోమని ప్రధానోపాధ్యాయులు మెనూను కచ్చితంగా అమలుపరిచే విధంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి పరీక్షలకు సిద్ధపరచాలని, భయాన్ని వీడి ఆహ్లాదకరమైన వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా కౌన్సిలింగ్ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం.బాలాజీనాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, చిన్న నారాయణరెడ్డి, సామాజిక తనిఖీ బృంద సభ్యులు బాలు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌పీఆర్‌లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల కేంద్రంలోని శ్రీపతిరెడ్డి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో విద్యార్థులే ఉపాధ్యాయులుగా, ప్రజా ప్రతినిధులుగా, అధికారులుగా స్వపరిపాలన దినోత్సవంను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తమ పాత్రలు పోషించి ఆకట్టుకున్నారు. ముఖ్యమంత్రిగా బీ.అవాంచిక, విద్యాశాఖ మంత్రిగా వై.పూజిత, హోం శాఖ మంత్రిగా ఎం.వైశాలి, కలెక్టర్‌గా ఎస్‌కే.రోహినా, జిల్లా విద్యాధికారిగా బీ.హరిప్రియ, మండల విద్యాధికారిగా జీ. ఆశ్రిత పాఠశాల ప్రిన్సిపల్‌గా ఈ స్వప్నిక బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్ అలుగుబెల్లి కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత విద్యావంతులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు విష్ణుమూర్తి, ఉపేందర్‌రెడ్డి, ఉమామహేశ్వర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు కోరారు. శనివారం ఆ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో 560 ఇండ్లు నిర్మించగా 48 వార్డులకు కేటాయించారని తెలిపారు. ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించిన అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన సరిగా చేయకపోవడంతో అనర్హులకు ఇండ్లు వచ్చాయని చెప్పారు. డ్రా పద్ధతిని కాకుండా క్షేత్రస్థాయిలో అధికారులు సమగ్ర విచారణ జరిపి నిజమైన పేదలకు ఇండ్లు ఇవ్వాలన్నారు. పేదలకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ఈనెల ఆరో తేదీన పేదలను సమీకరించి ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి ఎండీ.సయ్యద్, మధ్యాహ్నం భోజనం జిల్లా కార్యదర్శి బంటు రాజేశ్వరి, నాయకులు వలపట్ల వెంకన్న, ఎండీ.జలీల్, లీల, నక్క శాంతి, శకుంతల, బంటు వాసు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుల ఎన్నిక

నవతెలంగాణ-దామరచర్ల

మిర్యాలగూడలో ఇటీవల జరిగిన గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలలో దామరచర్ల మండలానికి చెందిన మాలోతు వినోద్‌నాయక్, శ్రీనునాయక్‌లను రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడారు. గిరిజనులు పడుతున్న ఇబ్బందులను, సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో ముందుంటామని చెప్పారు. అదేవిధంగా ఈ మహాసభల సందర్భంగా గిరిజన సంబంధించిన అనేక తీర్మానాలు ఆమోదించడం జరిగిందన్నారు. ఆయా తీర్మానాల అమలు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సమరసిల పోరాటానికి సిద్ధమన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

నాకు న్యాయం చేయండి..

●నవీన్‌కుమార్ హత్యకు కారకులైన వారికి శిక్ష పడేందుకు సహకరించండి

●తండ్రి శంకరయ్య యూనివర్సిటీ ఎదుట విద్యార్థులతో కలిసి నిరసన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మహాత్మా గాంధీ యూనివర్సిటీలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న తన కుమారుడు నేనావత్ నవీన్‌కుమార్ హత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించేందుకు మహాత్మా గాంధీ యూనివర్సిటీ అధికారులు సహకరించాలని కోరుతూ నవీన్ తండ్రి శంకరయ్య శనివారం యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య రేఖను కలిసి కోరారు. చేతికి అంది వచ్చిన కొడుకును కోల్పోయాను, నవీన్ హత్యకు పాల్పడిన వారినికి శిక్షపడే విధంగా విశ్వవిద్యాలయం నుంచి ప్రభుత్వాన్ని కోరాలని, తమకు న్యాయం చేయాలని కోరారు.అనంతరం నేనావత్ నవీన్ కుమార్ హత్యకు కారణమైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మహాత్మా గాంధీ యూనివర్సిటీ గిరిజన విద్యార్థులతో కలిసి నవీన్ కుమార్ తండ్రి శంకరయ్య మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రధాన ద్వారం ముందు నిరసన వ్యక్తం చేశారు.

కార్మికుల సమస్యల పరిష్కారమే సీఐటీయూ లక్ష్యం

నవతెలంగాణ-మఠంపల్లి

కార్మికుల సమస్యల పరిష్కారమే సీఐటీయూ లక్ష్యమని సిమెంట్ క్లస్టర్ కన్వీనర్ వట్టెపు సైదులు అన్నారు.శనివారం మండలంలో సీఐటీయూ ఆధ్వర్యంలో సిమెంట్ పరిశ్రమల కార్మికుల సమస్యలపై సర్వే నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు లేబర్ కమిషన్ నిబంధనల ప్రకారం వేతనాలు చెల్లించాలని,పీఎఫ్,ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘం మండల కన్వీనర్ సయ్యద్ రస్ మియా, కార్మికులు రాము, వినోద్, వెంకటేశ్వర్లు, సైదిరెడ్డి, రామయ్య, కోటేశ్వర రావు పాల్గొన్నారు.





అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

3

ఆదివారం 05 మార్చి 2023

యర్రవరం గ్రామాన్ని పరిశీలించిన సెంట్రల్ సర్వీస్ అధికారులు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని ఎర్రవరం గ్రామాన్ని సెంట్రల్ సర్వీసు అధికారులు (ఇండియన్ స్టాటిస్టికల్ సర్వీస్, ఇండియన్ ఎకనామిక్ సర్వీస్) గ్రామాన్ని శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా మండల నాయకులు వారిని సాధనంగా గ్రామానికి బొకేలు, శాలువాలతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతా కవితరాధారెడ్డి, సర్పంచ్ సుబ్బారావు, జెడ్పీటీసీ కృష్ణకుమారి శేషు, తహసీల్దార్ శ్రీనివాస్‌శర్మ, ఎంపీడీవో విజయశ్రీ, పీఏసీఎస్ చైర్మెన్‌నలజాల శ్రీనివాసరావు, రూరల్ ఎస్సై సాయిప్రశాంత్ పాల్గొన్నారు.





తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలదే

నవతెలంగాణ-మునగాల

వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పోషించే బాధ్యతలను పిల్లలు తప్పక పాటించాలని సీనియర్ సిటిజన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆరె రామకృష్ణారెడ్డి సూచించారు.శనివారం గుంజలూరులో సీనియర్ సిటిజన్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయెుద్దని హితవు పలికారు.కన్న వారికి సేవలందించి వారి రుణం తీర్చుకోవాలన్నారు.తమ ఆలనా పాలనా చూసుకునే దిక్కులేకఎంతో మంది వృద్దులు కన్నీరుమున్నీరతున్నారని గుర్తుచేశారు.మాతృమూర్తులను కంటతడి పెట్టించడం సరి కాదని చెప్పారు. ప్రతి ఒక్కరూ తల్లిదండ్రుల పట్ల ప్రేమానురాగాలు చూపించాలని కోరారు. అనంతరం సీనియర్ సిటిజన్ గ్రామకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొజ్జ పాపిరెడ్డి, ఉపాధ్యక్షులుగా పెద్దపోలు నారాయణ, ప్రధానకార్యదర్శిగా దొంగరి కోటయ్య, సహాయ కార్యదర్శిగా వీరబోయిన సత్యనారాయణ,కార్యనిర్వహణ కార్యదర్శిగా మున్నా దేవయ్య, కోశాధికారిగా ఐతరాజు వెంకటయ్యతో పాటు మరో ఆరుగుర్ని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.



సీపీఆర్ విధానం ఎంతో ఉపయోగం

నవతెలంగాణ-మునగాల

ప్రమాదాల బారిన పడి శ్వాస ఆడకుండా గుండె కొట్టుకోకుండా ఉన్న సమయంలో త్వరితగతిన స్పందించి క్షతగాత్రుడికి సీపీఆర్ చేస్తే ప్రాణం కాపాడొచ్చని కోదాడ డీఎస్పీ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. డీజీపీ ఆదేశాల మేరకు శనివారం రోడ్డు సేఫ్టీ వింగ్,జీవీకే ఈఎంఆర్ఐ ఆధ్వర్యంలో సీపీఆర్‌పై వాహన డ్రైవర్లకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదానికి గురై శ్వాస పీల్చుకోలేకుండా గుండె ఆగిపోయె సందర్భంలో అప్పటికప్పుడు సీపీఆర్ చేయడం ముఖ్యమన్నారు. దీనిని పోలీస్ సిబ్బంది శ్రద్ధతో నేర్చుకుని నైపుణ్యంగా పనిచేయాలని చెప్పారు.అదే విధంగా పౌరులు కూడా ఈ పద్ధతి ద్వారా ప్రమాదాలలో ఉన్న వారి ప్రాణాలను కాపాడొచ్చన్నారు.అనంతరం జీవీకే సంస్థ అత్యవసర విభాగానికి చెందిన డాక్టర్ మధుసూదన్ సీపీఆర్‌పై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పోలీసు రాష్ట్ర రోడ్డు సేఫ్టీ విభాగం డీఎస్పీ చంద్రబాను, మునగాల కోదాడరూరల్ సీఐలు ఆంజనేయులు, పీఎన్‌డీ. ప్రసాద్, వివిధ పోలీసుస్టేషన్ ఎస్సైలు లోకేష్, నాగభూషణం, ఏడుకొండలు, సాయిప్రశాంత్, మునగాల, నడిగూడెం, మోతె, కోదాడ రూరల్ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని ప్రయివేట్ వాహన డ్రైవర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



కష్టపడి చదివి ఉత్తమ గ్రేడ్ పాయింట్ సాధించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఒత్తిడి, భయం లేకుండా ఆసక్తితో, పట్టుదలతో కష్టపడి చదివి ఉత్తమ గ్రేడ్ పాయింట్ సాధించాలని ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ తెలిపారు. శనివారం మున్సిపాలిటీకేంద్రంలోని ఎస్ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ప్రేరణ అవగాహనా కార్యక్రమంలో భాగంగా తిరుమలగిరి,నాగారం మండలాలలోని వివిధ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న సుమారు 700 మంది విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమరుగొమ్ముల స్నేహలత, మండల అభివృద్ధిఅధికారి ఉమేష్‌చారి, జిల్లా సెక్టోరియల్‌అధికారి డి.జనార్దన్, తిరుమలగిరి, నాగారం మండలాల విద్యాధికారులు శాంతయ్య, బాలు,రాష్ట్ర సబ్జెక్టు నిపుణులు మంగారెడ్డి, చారి, పవిత్ర, మూర్తి, రాంసుధీర్‌రెడ్డి, కుకునూర్ అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.



రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా ఇమ్మడి సోమనర్సయ్య

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీకి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్యను శుక్రవారం రైస్ మిల్లర్స్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నూతన జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ప్రస్తుతం ఈయన తిరుమలగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా సేవలు అందిస్తున్నారు.నూతన జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో తిరుమలగిరిలో వ్యాపార ప్రముఖులతో పాటు అన్ని పార్టీల రాజకీయ నాయకులు, ప్రజాసంఘాలు వారి ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు శనివారం వారి నివాసంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి,నరోత్తంరెడ్డి, సామ ఆంజనేయులు, సోమవెంకన్న, గుండా ఈశ్వరయ్య, తునికిపాటి రాంబాబు, మహేశ్వరం సందీప్‌నేత, కందుకూరి లక్ష్మయ్య, గజ్జెల శేఖర్, నాని, తునికిపాటి విజయ్,కొంపెల్లి రామ్మూర్తి, తుమ్మ భిక్షం తదితరులు పాల్గొన్నారు.

నూతన కలెక్టరేట్ నిర్మాణపనులు పూర్తి చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు అధికారులను ఆదేశించారు.శనివారం మధ్యాహ్నం సూర్యాపేటలోని కుడకుడ ప్రాంతాల్లో నిర్మిస్తున్న నూతన కలెక్టరేట్ భవనాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు.కలెక్టరేట్ ఆవరణలో ఆహ్లాదవాతావరణం కనిపించేలా వివిధ రకాల పూలమొక్కలు పెంచాలని ఆర్అండ్‌బీ ఈఈ ఎం.యాకుబ్‌ను ఆదేశించారు.అనంతరం మూడుఫ్లోర్లలో జరుగుతున్న పనులను కలెక్టర్ పరిశీలించారు.నిర్మాణంలో ఉన్న గదులను చూసి ఆలస్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.నిర్మితమవుతున్న అన్ని గదులను నిశితంగా పరిశీలించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు లిఫ్ట్‌ల వివరాలను, ప్రతిఫ్లోర్‌లోని మీటింగ్‌హాలు నిర్మాణాలను ఆయన పరిశీలించారు.పనులు వేగవంతంగా చేసేవిధంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.కలెక్టరేట్ పనులను త్వరగా పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్దం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రోడ్ల భవనాల శాఖ డీఈ మహిపాల్‌రెడ్డి, జేఈ యుగంధర్, కాంట్రాక్టర్, సైట్ ఇంజనీర్ కిషోర్,సిబ్బంది పాల్గొన్నారు.



విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- **జేఏసీ జిల్లా కన్వీనర్ సురేష్**

నవతెలంగాణ-సూర్యాపేట

1.04.2022 రావాల్సిన వేతనసవరణతో పాటు విద్యుత్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా జేఏసీ కన్వనర్ సురేష్ డిమాండ్ చేశారు.రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు జిల్లా జేఏసీ అధ్యక్షులు నేతకాని వెంకన్న ఆధ్వర్యంలో పీఆర్సీ కోసం శనివారం స్థానిక ఎస్ఈ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన విరామ సమయంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యుత్ ఉద్యోగులకు సంబంధించి ఈపీఎఫ్ టు జీపీఎఫ్, ఆర్టిజన్ సమస్యలు, అందరికీ పెన్షన్స్ సౌకర్యం, అన్‌లిమిటెడ్ మెడికల్ సదుపాయం తదితర డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ మేరకు మేనేజ్‌మెంట్‌కు నోటీస్ ఇచ్చామన్నారు.సంస్థ యాజమాన్యం స్పందించక కాలయాపన చేస్తూ ఉద్యోగుల డిమాండ్ల మీద నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శి ంచారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ఈ సీహెచ్ పాల్‌రాజ్, డీఈఈ లు రాజశేఖర్, దాలినాయుడు, కో కన్వీనర్ దశరథరెడ్డి, వైస్‌చైర్మెన్ ఎల్.శ్రీనివాస్, అబ్దుల్ రషీద్, యాదగిరినాయుడు, దయాకర్‌రెడ్డి, వెంకన్న, వెంకటనారాయణ, శ్రీనివాస్, రమేష్, నాగయ్య, మహిళ నాయకురాలు నాగమణి, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌తోనే గ్రామాలభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-తుంగతుర్తి

బీఆర్ఎస్‌తోనే గ్రామాలఅభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ దీపికాయుగంధర్‌రావు అన్నారు.శనివారం మండలపరిధిలోని తూర్పుగూడెం గ్రామంలో స్లాబ్ కల్వర్ట్, వైకుంఠధామం,సీసీరోడ్లు,డ్రయినేజీ కాలువలు మొత్తం కలిపి సుమారు రూ.65 లక్షల పనులను వారు ప్రారంభించి మాట్లాడారు.తూర్పుగూడెం గ్రామంలో ఇప్పటివరకు సుమారు రూ.8 కోట్ల పనులు చేపట్టామన్నారు.సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలైన పింఛన్లు,కల్యాణలక్ష్మీ,షాదీముబారక్, రైతుబంధు, రైతుబీమా, దళితబంధు వంటి పథకాలు దేశంలోనే పేరుగాంచాయన్నారు.రానున్న రోజుల్లో తూర్పుగూడెం గ్రామంలో రూ.కోటి వ్యయంతో రామాలయం నిర్మించనున్నట్టు తెలిపారు.దీనికి జెడ్పీచైర్‌పర్సన్ మొదటిసారిగా రూ.10 లక్షలు ఫిక్స్ డిపాజిట్ చేశారన్నారు.ఈ కార్యక్రమంలో రైతుసమన్వయ సమితి జిలా అధ్యక్షులు ఎస్ఏ.రజాక్, జెడ్పీటీసీ కన్నాసురాంబ, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండలఅధ్యక్షులు తాడికొండ సీతయ్య,గుండగానిరాములుగౌడ్, వైస్ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్,సర్పంచ్ పూలమ్మ,ఉపసర్పంచ్ మహేందర్‌గౌడ్, సర్పంచులఫోరం మండలఅధ్యక్షుడు నల్లు రామచంద్రారెడ్డి, గ్రామఅధ్యక్షులు యాదగిరి, దుర్గయ్య, సూరయ్య, వెంకన్నగౌడ్, తొట్ల శ్రీనివాస్‌గౌడ్, తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీవో భీమ్‌సింగ్‌నాయక్, డీఈ ప్రభాకర్, తదితర నాయకులు పాల్గొన్నారు.



విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరుచుకోవాలి

- **డీఈఓ అశోక్**

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

విద్యార్థులు ఉన్నతలక్ష్యాలు ఏర్పాటు చూసుకొని ఆ దిశగా ప్రణాళిక రూపొందించుకోవాలని డీఈఓ అశోక్ అన్నారు.శనివారం ఇమాంపేట ఆదర్శపాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులతో ముఖాముఖి మాట్లాడారు.ఈ సందర్భంగా ఇంటర్, టెన్త్ వార్షిక పరీక్షల ప్రణాళికను అడిగి తెలుసుకున్నారు.100శాతం ఉత్తీర్ణత పై పలు సూచనలు చేశారు.అనంతరం ప్రతి తరగతి గదికి వెళ్లి పలుప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు చెప్పిన సమాధానాలకు డీఈఓ సంతృప్తి చెందారు.చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.నూటికి 100 శాతం ఉత్తీర్ణతపై దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి శ్రావణ్, ప్రిన్సిపాల్ బి.శంకర్‌నాయక్ పాల్గొన్నారు.



నిలువనీడ లేక కమ్యూనిటీహాల్‌లో జీవనం



నవతెలంగాణ-కోదాడరూరల్

నిలువ నీడ లేకపోవడంతో ఆ కుటుంబం వీధిన పడింది.దిక్కుతోచని పరిస్థితులలో ఆ కుటుంబానికి ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఆశ్రయిమిచ్చింది.అన్ని అర్హతలు ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇంటికి మాత్రం నోచుకోలేదని ఆ కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకెళితే పట్టణంలోని నయా నగర్ లో గల జిమ్ సెంటర్ వద్ద పంది బ్రహ్మయ్య వారి కుటుంబం కొన్నేండ్లుగా కిరాయి ఇంట్లో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు.ఈ క్రమంలో మెకానిక్ పనిచేస్తున్న బ్రహ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఇంటి యజమాని మృతి చెందడంతో కిరాయికొంటున్న ఇంటి వాళ్ళు మానవత్వం మరిచి వారిని ఇంటి నుంచి వెళ్లిపోవాల్సిందిగా చెప్పడంతో చేసేదేమీ లేక పంది దీప ఇంటర్ చదువుతున్న తన కుమారుడితో బయటికి వచ్చేసింది.ఎక్కడ తలదాచుకోవాలో తెలియక ఉన్న వారి కుటుంబాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు చూసి చలించి ఎస్సీ కమ్యూనిటీ హాల్లో ఆశ్రయం పొందాల్సిందిగా వారికి సూచించారు.ప్రస్తుతం ఆ కుటుంబం కమిటీహాల్‌లో నివాసముంటుంది.అన్ని రకాల అర్హతలు ఉన్నప్పటికీ డబుల్ బెడ్‌రూమ్ ఇంటికి మంజూరు చేసుకున్నప్పటికీ చేసుకున్న దరఖాస్తు తిరస్కరించబడింది.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆదుకోవాలంటూ ఆ కుటుంబం వేడుకుంటుంది.



4200 మందికి అటవీ హక్కు గుర్తింపు పత్రాలు ఇవ్వాలి

నవతెలంగాణ-మఠంపల్లి

జిల్లాలో అటవీ హక్కుల చట్టం ప్రకారం దరఖాస్తు చేసుకున్న 4200 మంది గిరిజనులు అటవీ హక్కు చట్టం ప్రకారం సాగు చేసుకుంటున్న గిరిజన లకు హక్కు పత్రాలివ్వాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ధీరావత్ రవినాయక్ డిమాండ్ చేశారు.శనివారం స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడారు.సూర్యాపేట జిల్లాలో 4200 మంది గిరిజనులు,అటవీ హక్కు చట్టం ప్రకారం సుమారు పదివేల ఎకరాలకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ జిల్లా లెవల్లో కమిటీ,ఎస్‌డీఎల్‌సీ తీర్మానంలో కేవలం 83 ఎకరాలభూమి, 84 మందికి అర్హులుగా గుర్తించడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి సాగుదారులందరికీ హక్కుపత్రాలు ఇస్తానని ప్రకటించినప్పటికీ అటవీ శాఖ అధికారులు,ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో హక్కుదారులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.గిరిజనులకు అన్యాయం చేయాలని చూస్తే ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ బాలునాయక్,రాష్ట్ర నాయకులు భూక్యా పాండునాయక్, జిల్లా నాయకులు రత్నావత్ వినోద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని నిరసన

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని బీఆర్ఎస్‌కేవీ,హమాలీ సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక మిర్యాలగూడరోడ్డులో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్‌కేవీ కార్మిక విభాగం నియోజకవర్గం అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్ మాట్లా డుతూ బీజేపీ ప్రభుత్వం అధికారం లోకొచ్చిన తర్వాత రూ.400 ఉన్న గ్యాస్‌ధరను మూడురెట్లు పెంచి రూ.1200 చేసిందన్నారు.సామాన్య, మధ్య, పేద తరగతి ప్రజలు గ్యాస్ కొనలేని పరిస్థితి తీసుకొచ్చిందన్నారు.వెంటనే పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బాలకృష్ణ,కారింగుల నర్సింహారావు,ఆకులవెంకన్న, జక్కుల లింగయ్య పాల్గొన్నారు.



సీపీఆర్ విధానం చాలా ఉపయోగకరం

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

ప్రమాదాల బారిన పడి శ్వాస ఆడకుండా, గుండె కొట్టుకోకుండా ఉన్న సమయంలో త్వరితగతిన స్పందించి క్షతగాత్రుడికి సిపిఆర్ చేయడం ద్వారా అతడి ప్రాణం కాపాడవచ్చని సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం తెలిపారు.ఈ విధానంపై ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలో గల ఐఎంఏ ఫంక్షన్‌హాల్ నందు సూర్యాపేట రూరల్ పోలీస్‌స్టేషన్, ప్రవేట్ వాహనాల డ్రైవర్లకు, పట్టణ యువతకు శిక్షణా నిర్వహి ంచామన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పోలీసు రాష్ట్ర రోడ్డు సేఫ్టీ విభాగం డీఎస్పీ చంద్రబాను, సూర్యాపేటరూరల్ ఎస్సై సాయిరాం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





డెక్కన్ సిమెంట్స్‌లో 52వ జాతీయ భద్రతా వారోత్సవాలు

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలోని భవానిపురం డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగారంలో శనివారం 52వ జాతీయ భద్రతా వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ చీఫ్ జనరల్ మేనేజర్ నాగమల్లేశ్వర్‌రావు, సేఫ్టీ కమిటీ జనరల్ సెక్రెటరీ పీఎస్.రావు జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు.సురక్షిత భద్రత పద్దతులు కార్మికుల వ్యక్తిగత జీవితాలను రక్షిస్తాయన్నారు.2023 సంవత్సరపు జాతీయ భద్రత నినాదం ప్రమాద రహితమే మన లక్ష్యం అనే నినాదాన్ని కార్మికులతో భద్రత శపథం చేయించారు.భద్రత పద్దతులు ఆచరిస్తూ ఏ చిన్న ప్రమాదం జరగకుండా నిత్యం అప్రమత్తంగా ఉండాలని కోరారు. సేఫ్టీ కమిటీ కన్వీనర్ ఎం.వేణు కార్మికులతో భద్రత నినాదాలు చేయించి ర్యాలీ నిర్వహించి, స్వీట్లు పంచారు.ఈ కార్యక్రమంలో కర్మాగార సిబ్బంది,కార్మికులు, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గ్రామాభివృద్ధి కార్యక్రమాలపై సెంట్రల్ సర్వీస్ ఆఫీసర్ల పరిశీలన

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలపరిధిలోని బోడలదిన్న గ్రామ పంచాయతీలో శనివారం సెంట్రల్ సర్వీస్ ఆఫీసర్లు గ్రామ పంచాయతీలోని అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రభుత్వ పథకాల అమలు పై పరిశీలించామని ఎంపీడీఓ శంకరయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంగాల మాధవరెడ్డి, జెడ్పీ సీఈఓ జి సురేష్,తహసీల్దార్ సరిత, ఎంపీఓ విజయకుమారి, గ్రామపంచాయతీ పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి ఆర్.వరియా పాల్గొన్నారు.



అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు షేక్ యాకూబ్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రం ఏర్పడే సందర్భంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గవర్నర్ పాలనలో అంగన్వాడీ ఉద్యోగాలు సమస్యల పరిష్కారం కోసం 13 రోజులు, రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత అనేక పోరాటాలు చేశారన్నారు.ఆ పోరాటాలు ఫలితంగా సీఎం కేసీఆర్ ప్రగతి భవన్ సాక్షిగా అనేక హామీలు ఇచ్చారన్నారు.ఉన్నత విద్య చదివిన వారికి ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని, డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పిన హామీలు నేటికి నెరవేరలేదన్నారు.అంతేగాక అంగన్వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను రద్దు చేశారని వాపోయారు.2021 అసెంబ్లీ సమావేశంలో అంగన్వాడీ ఉద్యోగాలకు 30% పీఆర్సి వర్తింపు చేస్తామని, చేయకుండా నమ్మించి మోసం చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 సంవత్సరాలలో కాలంలో అంగన్వాడీల సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారం చేయలేదన్నారు.ఈ కార్యక్రమంలో సరిత, వెంకటమ్మ, లక్ష్మీ, అశ్విని, జానకమ్మ, సువర్ణ, వరలక్ష్మి, శైలజ, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.



చిరుధాన్యాల సాగుతో అధిక ఆదాయం పొందొచ్చు

నవతెలంగాణ-చివ్వెంల

రైతులు కేవలం వరి పంటలకే పరిమితం అవ్వకుండా పలు రకాల పంటలు చిరుధాన్యాలు, ఉద్యాన పంటలు సాగు చేసుకుని రైతులు సేద్యంలో అధిక ఆదాయం పొందవచ్చని డాక్టర్ కృష్ణారావు అన్నారు.శనివారం మండలపరిధిలోని తిరుమలగిరి రైతువేదికలో రెండు రోజులుగా వాటర్, ల్యాండ్ మేనేజ్‌మెంట్‌పై శిక్షణా తరగతులు నిర్వహించారు.హైదరాబాదుకు చెందిన నిపుణులు ఉచితంగా రైతులకు సలహాలు, సూచనలు తెలిపారు.శిక్షణ పొందిన ఏఈఓలకు ధృవీకరణ పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డీఏఓ రామారావునాయక్, ఏడీ అన్నపూర్ణ, ఏడీ సామ్రాట్, తిరుమలగిరి సర్పంచ్ కంచర్లనిర్మల గోవిందరెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఆశాకుమారి, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు..

ఎస్సెస్సీ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

నవతెలంగాణ-మోతె

ఎస్సెస్సీ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంఈఓ గోపాలరావు అన్నారు.శనివారం మండలపరిధిలోని జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు విద్యా ప్రగతి కోసం చేపట్టిన మోటి మోషనల్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాటాడారు. పరీక్షల కోసం విద్యార్థులు మానసికంగా సంసిద్ధత కావాలని సూచి ంచారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ మామిండ్లగూడెం, జెడ్పీహెచ్ఎస్ తుమ్మగూడెం, జెడ్పీహెచ్ఎస్ ఉర్లుగొండ, మామిళ్లగూడెం ఎస్పీవీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
4
ఆదివారం 05 మార్చి 2023

కొవ్వొత్తుల ర్యాలీ

నవతెలంగాణ- ఆలేరుటౌన్

మండల కేంద్రంలో శనివారం రాత్రి ర్యాగింగ్ భూతం కారణంగా ఇటీవల మరణించిన వైద్య విద్యార్థిని ప్రీతి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ స్థానికులు పట్టణంలోని రైల్వే గేట్ నుండి , బస్టాండ్ శ్రీ కనకదుర్గ ఆలయం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. నిందితున్నికఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో చిరిగ శ్రీనివాసు, తోట మల్లయ్య, అయిలి సందీప్, వస్త్రాం ఆంజనేయులు,పత్తి రాములు,ఎలగందుల రమేష్,రాజు, తోట వెంకటయ్య, కటకం నందం,బాలరాజు, కల్పన పాల్గొన్నారు.

25న మాలమహానాడు రాష్ట్రస్థాయి సదస్సు

నవతెలంగాణ- అడ్డగూడూరు

ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు విద్యా, ఉద్యోగ ,సామాజిక అభివృద్ధిఅంశంపై ఈ నెల 25 సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మాల మహానాడు రాష్ట్ర స్థాయి సదస్సును విజయవంతం చేయాలని కోరుతూఆ సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు తల్లమల్ల హుసేన్, జిల్లా అధ్యక్షులు మెట్టు హరి శనివారం మండలకేంద్రంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేకల యాదగిరి, మండల అధ్యక్షులు మండల లతీఫ్ , రాష్ట్ర నాయకులు బోడ బాబురావు, మహిళా సంఘం అధ్యక్షురాలు బోడ సుజాత , గ్రామశాఖ అధ్యక్షులు. రేఖల ఎమ్మానియల్,జెక్కుల యాదగిరి, కిష్టయ్య,అల్లే సుధాకర్,కరుణాకర్, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి నరసయ్య, జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షులు ఎడ్ల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు..



యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలి

నవతెలంగాణ-మోత్కూరు

యువత ఎక్కువ సేపు సెల్ ఫోన్లు, కంప్యూటర్లతో గడపకుండా క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని ఇండియన్ రెడ్ క్రాస్ యాదాద్రి జిల్లా చైర్మెన్ డాక్టర్ జి.లక్ష్మీ నర్సింహారెడ్డి అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజార్ క్రికెట్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను శనివారం కాంగ్రెస్ నాయకులు వడ్డెపల్లి రవితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ ఫోన్లతోనే యువత ఎక్కువ సమయం గడుపుతుండటంతో చిన్న చిన్నసమస్యలతోనే మానసిక ఆందోళనకు గురవుతున్నారన్నారు. మానసికంగా, శారీరకంగా గెలుపోటములను ఎదుర్కొనేందుకు ధృడంగా ఉండాలన్నా క్రీడలతోనే సాధ్యమన్నారు. బహుమతులను దాతలు డాక్టర్ జి.లక్ష్మీ నర్సింహారెడ్డి మొదటి బహుమతి రూ.30 వేలు, ద్వితీయ బహుమతి పల్లెర్ల వెంకన్నగుప్త రూ.15 వేలు, కాంగ్రెస్ నాయకులు వడ్డెపల్లి రవి రూ.10 వేలు, క్రికెట్ కిట్లు అవిశెట్టి అవిలిమల్లు రూ.7 వేలు, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, బి.లక్ష్మణ్ రూ.5 వేల చొప్పున, మాన్ ఆఫ్ ది సిరీస్ రూ.3 వేలు ఎడ్ల తిరుమలేష్ ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రౌండ్ దాతలు అవిశెట్టి భాస్కర్, అవిశెట్టి సాయి కుమార్, నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, దేవరపల్లి రంగారెడ్డి, అవిశెట్టి రాజు, కొప్పుల రవీందర్ రెడ్డి, నిమ్మల శ్రీను, బద్దం మహేందర్ రెడ్డి, నిర్వాహకులు అవిశెట్టి కిరణ్ కుమార్, ఉత్తేజ్, కల్లూరిఉదయ్, ఎడ్ల సంతోష్, శ్రీహరి, రాహుల్, వెంకటేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సహాయంతో గ్రామాభివృద్ధి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

మండలంలోని నమాత్‌పల్లి గ్రామాన్ని ప్రజలందరి సహకారంతో, ప్రజా ప్రతినిధుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆ గ్రామ సర్పంచ్ ఎల్లంల శాలిని జంగయ్య యాదవ్ తెలిపారు. శనివారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ సమావేశం బబ్బూరి నరసింహ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాలుగేండ్ల నుంచి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ గ్రామ ప్రజలకు తమ వంతుగా మౌలిక వసతులు కల్పించి శాంతి భద్రతల పైన గ్రామ అభివృద్ధి పైన స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామానికి బీటీ రోడ్లు, అంతర్గత సీసీ రోడ్లు, డ్రైయినేజీలు, పల్లె ప్రకృతి వనం, శ్మశాన వాటిక, డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రజలకు ఎప్పటికప్పుడు వైద్యం, విద్య పరిశుభ్రత పచ్చదనంపై హెల్త్ క్యాంపులు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మట్ట పారిజాత శంకర్ బాబు గౌడ్, వార్డు సభ్యులు బత్తిని నరేష్, జిట్టా అనిత అశోక్ రెడ్డి, నాయకులు కంబాలపల్లి పెద్ద బిక్షపతి యాదవ్, స్వరూపంగా నరసింహ, మట్ట బాలకిషన్ గౌడ్, కొండాపురం రామచంద్రం, బత్తిని దశరథ గౌడ్, నాగు శ్రీకాంత్, ఏడుమేకల దానయ్య ఎల్లంల రమేష్, ఎస్ కే సైదులు, కంబాలపల్లి యాదయ్య, ఎండి చున్నీ మియా, ఎండి.షరీఫ్ ఎస్‌కే.జాన్, ఎల్లంల జంగయ్య కంబాలపల్లి జంగయ్య పాల్గొన్నారు.



నిత్యావసర ధరల పెంపుతో ఇంటింటా మంట పెడుతున్న మోడీ ప్రభుత్వం

నవతెలంగాణ -ఆలేరుటౌన్/ఆలేరురూరల్

నిత్యావసర ధరల పెంపుతో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇంటింటా మంటలు పెడుతుందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి అన్నారు. గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్‌చేస్తూ శనివారం మండల కేంద్రంలో బస్టాండ్ దగ్గర ఖాళీ సిలిండర్, వంటవార్పుతో చేసి రహదారిపై బైటాయించారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ అధ్యక్షుడు పాము డి. అనిత. ఝాన్సీ, సుగుణ, అలివేలు, రాణి, సునీత, సుజాత, కల్పన, మాజీ నియోజకవర్గ ఇన్చార్జ్ నీలం వెంకటస్వామి లోకేష్, పల్లె సంతోష్, సిరిగిరి సాగర్, శ్రీ పాల్ రెడ్డి, దశరథ, అంజి పాల్గొన్నారు.

'రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్'

నవతెలంగాణ -ఆలేరురూరల్

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పాదయాత్రతో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ జిల్లా నాయకులు ఉట్కూరు సురేష్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని మందనపల్లి గ్రామంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అరాచక పాలనను ప్రజల్లోకి తీసుకెళ్తూ రేవంత్ రెడ్డి పాదయాత్ర చేస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ,పేదింటి కుటుంబానికి ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్రి సాయికుమార్, ఎర్రం ప్రవీణ్, జంగా దీపక్ ,చందు, పవన్, నరేందర్, కమలేష్ ,శ్రీకాంత్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ -ఆలేరురూరల్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామ సమీపంలో ఉన్న పెద్దవాగు నుండి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీస్ సిబ్బంది నరసింహ ,భాష శనివారం పట్టుకుని పిఎస్‌కు తరలించారు. అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ధర్మారెడ్డి గూడానికి చెందిన బెదరబోయిన రాములు పై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఇద్రిస్ అలీ తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ -ఆలేరురూరల్



మండలంలోని టంగుటూరు గ్రామానికి చెందిన భూపల్లి సంపత్ కుమార్ రూ.60వేలు, జూకంటి లక్ష్మి రూ.25వేలుగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం గ్రామ ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్ పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నీల రామన్న, వార్డు సభ్యులు జాలబు శేఖర్ రెడ్డి, దాసి లలిత, భూ పెల్లి ప్రేమ్ సాగర్, నాయకులు వెంకటేశ్వర్లు, రమేష్, కేశవులు కళ్లెపు, శ్రవణ్ ,రాజు, విద్యాసాగర్ ,అశోక్, రమేష్, ప్రసాద్, చంద్రయ్య ,నరసయ్య ,సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ పాలనలో దేశం అప్పు ,గ్యాస్ ధరలు మూడు రెట్లు పెరిగాయి

నవతెలంగాణ -తుర్కపల్లి

మోడీపాలనలో దేశం అప్పు, గ్యాస్ ధరలు మూడు రెట్లు పెరిగాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు కల్లూరి మల్లేశం విమర్శించారు. కేంద్రం పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలనిడిమాండ్‌చేస్తూ శనివారం మండల కేంద్రంలోని రోడ్డుపై కట్టెల పొయ్యిపై వంట చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 వంట గ్యాస్ ధర 400 ఉండగా నేడు రూ.1150 అయ్యిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నిత్యావసర ధరలు పెంచుతుందని నిరసనలు తెలియజేస్తే దేశం కోసం ధర్మం కోసం ప్రజలు భరించాలని బీజేపీ చెప్తుందని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి రాక ముందు 64 సంవత్సరాల కాలంలో దేశం అప్పు 62 లక్షల కోట్లు అయితే ఒక్క బీజేపీపాలనలో 2021-22 నాటికి 73 లక్షల కోట్లు అదనంగా అప్పు చేసిందని గత సంవత్సరం నాటికే ఈ దేశం అప్పు రూ.135 లక్షల కోట్ల కు చేరుకున్నదని ఇందులో 4లక్షల కోట్ల కు పైగా నిత్యం దేశ భక్తి గురించి మాట్లాడే స్వదేశీ దేశ భక్తులు, పార్టీ విదేశీయుల వద్ద అప్పు చేశారని విమర్శించారు. పెంచిన ధరలను తగ్గించాలని,పెట్రోల్, డీజిల్ పై జీఎస్టీ విధించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, సీనియర్ నాయకులు కొక్కొండ లింగయ్య, ఎండి. జహంగీర్, సీఐటీయూ మండల కన్వీనర్ తూటి వెంకటేశం, గడ్డమీది నర్సింహ, మాదాపూర్ శాఖ కార్యదర్శి నాగులు, దేవరకొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం: పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ శనివారం మండలంలోని అల్లం దేవి చెరువు గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాస్తారోకో ఈ సందర్భంగా రోడ్డుపై వంట చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారాలకు వచ్చినప్పటి నుంచి ధరలకు అదుపు లేకుండా పోతుంది అన్నారు.పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు దోనూరు నిర్మల,పార్టీ మండల కమిటీ సభ్యులు జనగల నరసింహ,ఉప్పలపల్లి బాలకృష్ణ,గ్రామ కమిటీ గ్రామ కమిటీ కార్యదర్శి గుండు జంగయ్య,గ్రామ శాఖ కార్యదర్శి గంగాదేవి బిక్షపతి,గుండు లింగస్వామి,మహిళా సంఘం కార్యదర్శి జనగల పద్మ,రైతు సంఘం మండల కమిటీ సభ్యులు శరగోని మారయ్య,గుండు దశరథ,జనగల యాదయ్య,వార్డు సభ్యురాలు గుండు



జయమ్మ,సిపిఎం సీనియర్ నాయకులు గుండు శివయ్య,బద్దం నర్సిరెడ్డి,గుండు వెంకటయ్య,మహిళా సంఘం గ్రామ శాఖ అధ్యక్షురాలు పుష్పమ్మ,కోడూరు సుధీర్, మండల ఉపాధ్యక్షులు జనగల విష్ణు,సురివి జంగయ్య,శ్రీరామజయ్య తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ



శనివారం మోత్కూరు మండలం పాలడుగులో ఆ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి కేంద్ర ప్రభుత్వదిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్లలో వంట



గ్యాస్ ధరలను 13 సార్లు పెంచడంతో రూ.400 ఉన్న సిలిండర్ ధర రూ.1155కి పెరిగిందని, పేద ప్రజలు పెరిగిన ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలతోపాటు జీఎస్టీ పేరుతో ఇప్పటికే అన్నింటి నిత్యావసర సరుకుల ధరలు పెంచడంతో కుటుంబాలను పోషించుకోలేక నానా అవస్థలు పడుతున్న పేదలు పెరిగిన గ్యాస్ ధరలతో ఆర్థికంగా చితికిపోతారని ఆవేదనవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, మండల కమిటీ సభ్యులు దడిపెల్లి ప్రభాకర్, కొంపెల్లి ముత్తమ్మ, చింతకింది సోమరాజు, వడ్డెపల్లి లక్ష్మణ్, కొంపెల్లి గంగయ్య, వెండి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న మోడీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ సీతా, ఏకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు సుంచు యాకూబ్ ,ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్లు మోడీ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం మండలంలోని మందనపల్లి గ్రామంలో గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్‌చేశారు. ఎ ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్దన్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రజా సంఘాల నాయకులు అంజయ్య, బిక్షపతి, రమేష్ ,బీరయ్య, రాములు, మాధవి ,పద్మ ,శశిరేఖ ,బాలమని ,ఉమా, స్వరూప, నరేందర్ ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వార్డుల్లో మౌలిక వసతులను మెరుగుపరుస్తా

- **ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి**

నవతెలంగాణ - భువనగిరి



పట్టణంలోని అన్ని వార్డుల్లోనూ మౌలిక వసతులను మెరుగు పర్చుతానని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం 10వ రోజు సమ్మద్ చౌరస్తా నుండీ జంఖన్ గూడ చౌరస్తావరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను, హనుమాన్ వాడ 6 వవార్డు ,18 వ వార్డు లలో ఆయన పర్యటిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఓపెన్ డ్రెయినేజీని పరిశీలించారు. అధికారులకు అండర్ డ్రెయినేజీ నిర్మించుటకు గాను సలహాలు సూచనలు చేశారు. పట్టణ సుందరీకరణలో భాగంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

13, 14 తేదీల్లో కలెక్టరేట్ ఎదుట వంటావార్పు కార్యక్రమం

నవతెలంగాణ-బొమ్మలరామారం

గ్రామపంచాయతీ కార్మికుల బకాయి వేతనాల చెల్లింపు కోసం ఈ నెల13, 14, తేదీల్లో కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే వంటావార్పు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జీపీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు దాసరి పాండు కోరారు. మండల కేంద్రంలో ఆ యూనియన్ మండల జనరల్ బాడీ సమావేశం బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామపంచాయతీ కార్మికులకు బకాయిగా ఉన్న నాలుగైదు నెలల జీతాలు వెంటనే చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించకుండా వేటి సాకిరి చేయించుకుంటున్నదని చిత్తశుద్ధి ఉంటే వెంటనే



గ్రామపంచాయతీ కార్మికులకు బకాయిగా ఉన్న ఐదు నెలల వేతనాలు చెల్లించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీశైలం ,లక్ష్మయ్య, యాదగిరి ,ఎల్లమ్మ ,నరసమ్మ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత కేసిఆర్‌దే

- **ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

నవతెలంగాణ -రామన్నపేట

రాష్ట్రంలోని అన్ని తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు, పది లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. మాట్లాడుతూ కేసిఆర్ నాయకత్వంలో ప్రజలకు అందుబాటులో మెరుగైన పాలన అందిస్తున్నారన్నారు. ఎన్నికల రాగానే ఎన్నడు కనిపించని కొత్త ముఖాలు చాలా వస్తుంటాయని, గాబార పడవద్దని, పని చేసే వ్యక్తులకు అండగా ఉండాలని, ప్రజా సంక్షేమానికి పాటుపడే ప్రభుత్వాన్నే ఆశీర్వదించాలన్నారు. రైతులు సహకరిస్తే ధర్మారెడ్డిపల్లి కాలువ పనులు పూర్తికి కృషి చేస్తానని



తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్యబోయిన జ్యోతి, గ్రామ సర్పంచ్ జల్లెల్ల లక్ష్మమ్మ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, నాయకులు నిల దయాకర్, మారేపల్లి మల్లారెడ్డి, గురజాల రాంరెడ్డి, గురజాల అంజిరెడ్డి, నరసింహ, బోయపల్లి మల్లేశం, అంతటి బిక్షపతి, ఎస్ ఆర్ వెంకటేశ్వర్లు, ఎర్ర కాటమయ్య, అచ్చాలు, ఎర్ర శేఖర్, బాణాల నవీన్ రెడ్డి, ఆకిటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ స్వలాభం కోసమే ప్రతిపక్షాల ఆరోపణలు

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

యాదాద్రి దేవస్థానాన్ని కోట్ల రూపాయలతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి చేస్తున్న చిన్న చిన్న విషయాల్లో జరుగుతున్న లోటుపాట్లపై ప్రతిపక్షాలు రాజకీయ స్వలాభం కోసం ఆరోపణ చేస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రే వెంకటయ్య అన్నారు. శనివారం స్థానిక గొంగిడి నిలయం లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బస్టాండ్ తరలిస్తున్నారని ఏమైనా అధికారికంగా ఉత్తర్వులు వచ్చాయా అని ప్రశ్నించారు. నూతనంగా నిర్మిస్తున్న బస్టాండ్‌ను నిర్మాణంలోనే ప్రతిపక్షాలు ఎందుకు ఆపలేదని నిలదీశారు .అధికార పక్షంపై ఆరోపణ చేసేందుకే బస్టాండ్ విషయాన్ని ప్రతిపక్షాలు తెరపైకి తెచ్చారని ఆరోపించారు .ఆటో డ్రైవర్ల విషయంలో కూడా స్థానిక ఎమ్మెల్యే న్యాయం చేస్తారని తెలిపారు .అభివృద్ధి జరిగే సమయంలో కొంతమేర కొంతమందికి అన్యాయం జరుగుతుందని వారందరికీ కూడా న్యాయం చేసే విధంగా స్థానిక ఎమ్మెల్యే కృషి చేస్తారని వివరించారు.రోడ్డు విస్తరణకు వ్యాపారులు సహకరించినప్పుడు బస్టాండ్ లోనే ప్లాట్లు ఇవ్వాలని పట్టు పట్టిన ప్రతిపక్షాలు ప్రస్తుతం బస్టాండు కూడా ఉండాలనుకోవడం ఏంటన్నారు .ప్రతిపక్షాలతో ఏ పని



కాదని ఏ పనైనా అధికారంతోనే అవుతుందని తెలిపారు. ఎమ్మెల్యే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్న ప్రతిపక్షాలు అప్పుడు బస్టాండ్ లోనే ప్లాట్లు చేయాలని ఎందుకు చేప్పారో తెలుపలన్నారు. ఇప్పటికైనా అఖిలపక్ష నాయకులు బస్టాండ్ ని కొనసాగించాలని ఇచ్చిన ప్లాట్లను రద్దు చేయాలని ముందుకు వస్తే ముఖ్యమంత్రి దగ్గరికి తీసుకు వెళ్తామని తెలిపారు సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మెడబోయిన కాటంరాజు,టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మిట్ట వెంకటయ్య పట్టణ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి నాయకులు గుండ్లపల్లి భరత్ , తుమ్మల సుధాకర్ రాంపల్లి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు

డ్రంకన్‌డ్రైవ్‌లో 48మందికి జరిమానా

- **ప్రభుత్వానికి రూ.96వేలఆదాయం**

నవతెలంగాణ- యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట పట్టణంలో మద్యం సేవించి వాహనం నడుపుతూ ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడిన 48 మంది వ్యక్తులకు శనివారం ఆలేరు జేఎఫ్‌సిఎం కోర్టు జరిమానాలు విధించింది. 26 మందికి రూ.2000 , 17 మందికి రూ.2000 జరిమానాతో పాటు ఒక రోజు జైలు శిక్ష, నలుగురికి రూ.2000 జరిమానాతో పాటు రెండు రోజులు జైలు శిక్ష, ఒకరికి రూ.2000 జరిమానాతో పాటు మూడు రోజులు జైలు శిక్ష విధించారు. మొత్తం జరిమానా రూ.96,000 , దీంట్లో టు వీలర్ వాహనాలు 22, త్రీ వీలర్ వాహనాలు 01, ఫోర్ వీలర్ 25, ఉన్నాయి. డ్రంక్



అండ్ డ్రైవ్ నిర్వహించినప్పుడు మద్యం సేవించి వాహనం నడిపిన వారిని వారి అనుచరులను ఉద్దేశించి వల్ల కలిగే అనర్థాల డ్రంక్ అండ్ డ్రైవ్ పై అవగాహన కలిగించడం జరిగిందని కే.శివశంకర్ ట్రాఫిక్ ఇన్‌సెక్టర్ తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బారు

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ప్రజా సమస్యల పరిష్కారానికి పట్టణకేంద్రంలో ప్రజా దర్బారు ప్రతి శనివారం నిర్వహిస్తున్నట్టు ప్రభుత్వ విప్ ,ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వ విప్పు, సభ్యురాలు సునీత ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుండి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతులు అందించగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ తమ సమస్యల పరిష్కారం కోసం నేరుగా తన వద్దకు రావాలని చెప్పారు. ప్రజాదర్బార్‌లో పైరవీలకు తావు లేదన్నారు. ఈ



కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల సర్పంచులు, దరఖాస్తుదారులు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు విస్మరించొద్దు

నవతెలంగాణ -రామన్నపేట

ప్రభుత్వం గ్రామాలలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు ఎట్టి పరిస్థితులలో విస్మరించవద్దని స్థానిక వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ సూచించారు. మండలంలోని నీర్నెముల గ్రామంలో 3వ వార్డులో ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను వార్డు ప్రజలతో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చేసే ఏ అభివృద్ధి పనిలోనైనా నాణ్యత పాటించాలన్నారు. నాలుగు కాలాలపాటు రోడ్లు గ్రామీణ ప్రజలకు సేవలు అందించేలా, బాగుండేలా



వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) గ్రామ శాఖ కార్యదర్శి బండ జగన్ మోహన్ రెడ్డి, నాయకులు మునుగోటి అంతయ్య, మాజీ వార్డు సభ్యులు బొల్లం శ్రీను, వార్డు ప్రజలు బొజ్జ కోటమ్మ, వల్లె భారతమ్మ, బండ సరిత, బొజ్జ ఉప్పలయ్య, దాసరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి ఉత్సవంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ -యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో దేవా నాయకుల మఠ్రి వద్దశనివారం నిర్వహించిన సేవాలాల్ జయంతి ఉత్సవంలో ఎమ్మెల్యే గొంగిడి సునితమహేందర్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి, సర్పంచ్ కర్ర వెంకటయ్య, జెడ్పీ వైస్ చైర్మెన్ బీకు నాయక్, తుర్కపల్లి ఎంపీపీ సుశీల, తదితరులు పాల్గొన్నారు.



సామాజిక, రాజకీయ అంశాలపై అవగాహన కలిగి ఉండాలి

- **న్యాయమూర్తులు ప్రదీప్, చందన**

నవతెలంగాణ- రామన్నపేట

సమాజంలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాల పట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండడంతోపాటు సామాజిక, రాజకీయ అంశాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని స్థానిక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి చందన సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో లీగల్ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించడానికి పక్కా ప్రణాళికను రూపొందించుకొని, తమ లక్ష్యసాధన కోసం పట్టుదలతో కృషి చేయాలన్నారు. మహిళల అభ్యున్నతికి రూపొందించిన చట్టాల పట్ల, హక్కుల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. బార్



అసోసియేషన్ కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఎంఎ.మజీద్, డేవిడ్, పాల్వంచ జగత్, మామిడి వెంకట్ రెడ్డి, సంగిశెట్టి బాలరాజు, దినేష్, సుక్క శ్రవణ్ కుమార్, స్వామి, స్థానిక ఎస్ఐ లక్ష్మయ్య, పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ జేవిఎస్ఎస్ మణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకు అవకాశమివ్వండి'

నవతెలంగాణ- ఆలేరు టౌన్

ఉమ్మడి మహబూబునగర్ ,రంగారెడ్డి ,హైదరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యాయ ,అధ్యాపక ఉమ్మడి సంఘాల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రశ్నించే గొంతుక , విద్యావంతుడు ఏవీఎన్ రెడ్డి కి అవకాశం ఇవ్వాలని టీపీయూఎస్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి తెలకలపల్లి పెంటయ్య కోరారు. మండల కేంద్రంలో శనివారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గెలుపు కోరుతూ ప్రచారం నిర్వహించారు. కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు కార్యదర్శి చిలుక శ్రీనివాస్, జిల్లా అధ్యక్షురాలు ఆర్ ఉమా, జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి దూడల వెంకటేశ్, ఎడ్ల వెంకటరెడ్డి, బాలినే మధు, పిఎస్ వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పూర్ణగిరిలో దేవత విగ్రహాల ప్రతిష్ఠాపన

నవతెలంగాణ- భువనగిరిరూరల్



మండలంలోని నమాత్‌పల్లి గ్రామం లో స్వయంభు శ్రీ సుదర్శన లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో శనివారం దేవత విగ్రహాలను ప్రతిష్టించారు. ఉదయం 9 గంటలకు ఆండాలు మాత దేవతా విగ్రహానికి ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహం, జంట నాగుల విగ్రహాలను ప్రతిష్టించి, యజ్ఞ, హెూమాధి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసింహస్వామి ఉపాసనకులు బత్తిని రాములు గౌడ్, ఆలయ చైర్మన్ అతికం లక్ష్మీనారాయణ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు కంబాలపల్లి మంగమ్మ ఆంజనేయులు, పబ్బతి జంగయ్య సుర్వంగా సత్తమ్మ ఆండాలు, విగ్రహ దాత అతికం మంజు శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-అడ్డగుడూర్



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరి పాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమము లో భాగంగా పాఠశాలలోని విద్యార్థులు, అయా అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా ఉపాధ్యాయులుగా ఒక్కరోజు విధులను నిర్వర్తించారు. ఇందులో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నత మైనది అని తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రహిమున్నిసా, ఉపాధ్యాయులు శివాజీ, భరణి కుమార్, రవి కుమార్, రాములు,దామోదర్, ఉషా, కళ్యాణి, ప్రేమలత తదితరుల పాల్గొన్నారు.

సీసీ పనులు ప్రారంభం

మున్సిపల్ చైర్ పర్సన్ సావిత్రి

నవ తెలంగాణ-మోత్కూరు

మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయ ఆవరణలో సీసీ పనులను శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయ ఆవరణలో సీసీ పనుల కోసం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ రూ.5 లక్షలు మంజూరు చేశారని, ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈనెల 6 నుంచి జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాలకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని, ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ బి.వెంకటయ్య, కౌన్సిలర్ బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, కమిషనర్ సి.శ్రీకాంత్, ఆలయ కమిటీ చైర్మెన్ గుండగోని రామచంద్రు, సభ్యులు బయ్యని రాజు, బుర్ర యాదయ్య, నర్సయ్య, వెంకన్న, శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీలో ఉద్యోగం సాధించిన కొండగడప యువకుడు

నవ తెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన దొండ శివశంకర్ ఆర్మీలో ఉద్యోగం సాధించాడు. చెన్నైలో నవంబర్ 16న నిర్వహించిన ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీలో పాల్గొన్న శివశంకర్ ఈవెంట్స్ లో అర్హత సాధించారు. ఫిబ్రవరి 26న పరీక్ష రాయగా ఈనెల 3న వచ్చిన ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి హెల్త్ డిపార్ట్మెంట్ లో నర్సింగ్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించారు. లక్నోలో ట్రైనింగ్ పూర్తయిన తర్వాత పోస్టింగ్ ఇస్తారని తెలిపారు. శివశంకర్ మండలంలోని పాటిమట్ల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి, నార్కట్ పల్లిలో ఇంటర్ చదివారు. ఆర్మీలో ఉద్యోగం సాధించిన శివశంకర్ ను గ్రామస్థులు అభినందించారు.

ఉర్సులో చిరంజీవి

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండల పరిధిలోని డి. రాపాక గ్రామంలో జరిగిన ఉర్సులో కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ నాయకులు ఇటికాల చిరంజీవి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు ఎస్, సైదులు, ఆ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చిప్పలపల్లి పరశురాములు కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు లింగాల సుధాకర్, బోనుగా వెంకట్ రెడ్డి, లింగాల నర్సిరెడ్డి, ముక్కామల నర్సయ్య చిప్పలపల్లి వెంకన్న, సూరారం రఘుదాస్, ముక్కముల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

త్రిబుల్ ఆర్ బాధితులకు న్యాయం చేయాలి

- మానవ హక్కుల వేదిక సభ్యుల బృందం

నవ తెలంగాణ -భువనగిరి రూరల్



త్రిబుల్ ఆర్ భూములు కోల్పోతున్న తుక్కాపూర్, గౌస్ నగర్ , ఎర్రంబెల్లి, రాయగిరి గ్రామాల లో భూములు కోల్పోతున్న రైతుల వివరాలను మానవ హక్కుల వేదిక సభ్యుల బృందం శనివారం జిల్లా కేంద్రంలో అడిగి తెలుసుకుంది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ రోడ్డు వేసే విషయంలో పారదర్శకంగా వ్యవహరించడం లేదని ఆరోపించారు. అకస్మాత్తుగా రెవిన్యూ అధికారులు పోలీస్ సహకారంతో వచ్చి సర్వే పనులు చేపట్టారన్నారు. రెండు నెలల క్రితం రింగ్రోడ్డుకు తమ భూములు ఇవ్వమని రోడ్డుకు ప్రత్యామ్నాయ పథకం తయారు చేయమని అభిప్రాయ పడ్డ రైతులు, మహిళలను అక్రమంగా అరెస్టు చేసి సర్వే నిర్వహించారని తెలిపారు. రాయగిరి గ్రామంలో నిరసన తెలిపిన మహిళలపై పోలీసులు దురుసుగా వ్యవహరించారని చేయి చేసుకున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్ డి ఓ సరైన సమాధానం చెప్పడం లేదని ఆరోపించారు. అన్ని గ్రామాల్లోనూ సభలు నిర్వహించి రోడ్డు విషయంపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక సభ్యులు సంధ్య, వెంకటనారాయణ, ఉభయ రాష్ట్రాల సమన్వయ కమిటీ సభ్యులు జీవన్ కుమార్, రైతులు తంగేళ్లపల్లి రవికుమార్, అవిశెట్టి పాండు యాదవ్, రమేష్ , లింగం, శ్రీకాంత్, రాజు, భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

మహిళా హక్కులు- సాధికారతపై అవగాహన



నవతెలంగాణ - భువనగిరి

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, జాతీయ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చట్టపరమైన హక్కులు- సాధికారిత అంశంపై శనివారం ఐసీడీఎస్ కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ జి. కవిత , న్యాయ సహాయ వ్యవస్థ కార్యాలయ డిప్యూటి చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సెల్ జి. శంకర్ , అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సౌజన్య , సీడీపీఓ స్వరాజ్యం పాల్గొన్నారు.

టైమ్స్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

స్థానిక టైమ్స్ కళాశాలలో విద్యార్థులకు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యాక్రమములో భువనగిరి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ డి. నాగేశ్వర్ రావు రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులు, విధులు, చట్టాల రూపకల్పన, భరణం, ఆస్తిహక్కులు, ఆసిడ్ ఎటాక్ , కిడ్నాపింగ్ , గృహ హింస , న్యాయ సేవ అధికార చట్టం అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సహాయ వ్యవస్థ కార్యాలయ డిప్యూటి చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సెల్ జి. శంకర్, టైమ్స్ కళాశాల ప్రిన్సిపాల్ జె. వెంకన్న, డైరెక్టర్ అవినాష్ కుమార్, సఖి సిబ్బంది, అంగన్వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ -బొమ్మలరామారం

సర్వసభ్య సమావేశం శనివారం మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో స్థానిక ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో కరెంటు మిషన్ భగీరథ జాతీయ ఉపాధి హామీ పనులు గ్రామీణ పంచాయతీరాజ్ లాంటి పల్లి అంశాలపై చర్చించారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు 24 గంటలు ఇస్తానన్న ఉచిత విద్యుత్ ఇవ్వడం లేదని ఏకకాలంలో లక్ష రూపాయల రైతు రుణమాఫీ చేస్తానన్న చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం దానిని ఇంతవరకు అమలు చేయలేదని నాగినేనిపల్లి ఎంపీటీసీ ఫక్కీర్ రాజేందర్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ ముందు నిరసన వ్యక్తం చేశారు. తన ఎంపీటీసీ పరిధిలోని కంచల తండా గ్రామపంచాయతీ కి మంచి నీటి కొరత ఉందని గతంలో కూడా మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేయడని జిల్లా పరిషత్ చైర్మన్ కు వినతిపత్రం అందజేశామని మళ్లీ పునరావృతం అవుతుందని కంచల్ తండా గ్రామానికి నూతన మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ను మంజూరు చేయాలని తిమ్మాపూర్ ఎంపీటీసీ దిరావత్ శ్రీహరి నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సరిత, సింగిల్ విండో చైర్మన్ బాల నరసింహా, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

మన మోత్కూరు వాట్సప్ గ్రూపు ద్వారా ఆర్థిక సాయం



నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన రెండు నిరుపేద కుటుంబాలకు శనివారం మన మోత్కూరు వాట్సప్ గ్రూపు ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. మున్సిపల్ కేంద్రానికి చెందిన కొండా రవి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా అతని కుటుంబానికి రూ.24.వేలు, మతి స్థిమితం లేని మెండె శోభ ఇటీవల మృతి చెందగా అంత్యక్రియలకు రూ.15 వేలు తక్షణ సాయంగా అందజేయగా దాతల నుంచి వచ్చిన మరో రూ.12 వేలను మృతురాలి సోదరుడు సతీష్ కు వాట్సప్ గ్రూపు సభ్యులు అందజేశారు. ఆదపలో ఉన్నవారికి సాయం చేస్తూ తమ దాతృత్వాన్ని చాటుకుంటున్న వాట్సాప్ గ్రూపు సభ్యులు ఆదర్శంగా నిలుస్తుండటం పట్ల అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రూపు సభ్యులు దబ్బెటి సోంబాబు, గంధంశ్రీనివాస్ రావు, కారు పోతుల వెంకన్న, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, కోమటి మత్స్యగిరి, పల్లెర్ల వెంకన్న, గనగాని అనిల్, కొయ్యలకారి నరేందర్, ఎండి.షాకీర్, బోయిని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



గ్యాస్ ధరలు తగ్గించాలి

భువనగిరి:గ్యాస్ ధరలను తగ్గించాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి బండారు రవి వర్ధన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత విపరీతంగా నిత్యావసర ధరలను , గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచడానికి దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రావుల రాజు, బహుజన్ సమాజ్ పార్టీసీనియర్ నాయకులు బట్టు రామ చంద్రయ్య,వడ్డేపల్లి దాసు, ఆలేరు అసెంబ్లీ ఇంచార్జ్ మొరిగాడి శ్రీశైలం గౌడ్, భువనగిరి అసెంబ్లీ అధ్యక్షుడు బాసాని మహేందర్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి క్యాసని నవీన్ యాదవ్, భువనగిరి అసెంబ్లీ మహిళా కన్వీనర్ బాకారం లావణ్య, ఆలేరు మండల అధ్యక్షుడుసంగి నవీన్, భువనగిరి మండల అధ్యక్షుడు సిలువేరు నర్సింగ్ రావు, పాల్గొన్నారు.

సదర్శాపురంలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

మోత్కూరు:మండలంలోని సదర్శాపురం గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. సదర్శాపురం గ్రామానికి చెందిన దొండ యాదయ్య, కుటుంబ సభ్యులు శుక్రవారం ఇంటికి తాళం వేసి వ్యవసాయ బావి వద్దకు వెళ్లారు. మధ్యాహ్నం ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళం పగులకొట్టి లోనికి ప్రవేశించారు. ఇంట్లోని వస్తువులన్నింటిని చిందరవందర చేసి ఇంట్లో దాచిన రూ.53 వేల నగదు ఎత్తుకెళ్లారు. కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చే సరికే తాళం పగులకొట్టి తలుపులు తెరిచి ఉండటంతో ఇంట్లో దొంగతనం జరిగినట్టు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మోత్కూరు పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. భువనగిరి నుంచి క్లూస్ టీం వచ్చి ఆధారాలు సేకరించారు. పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు బాధితుడు తెలిపారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవ తెలంగాణ -రాజాపేట

మండలంలోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే విజిట్ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష శనివారం నాటికి 207వ రోజుకు చేరింది. ఈదీక్షకి బసంతపురం ఉపసర్పంచ్ కట్కూరి శ్రీనివాస్, కలకుంట్లకొమురయ్య ,చల్లురిచిన్నపోచయ్య , వడ్లకొండమధు, బండరిరాజు, కటకంనగేష్ ఎదునూరిప్రభాకర్, గోట్టిపాములశ్రీనివాస్, గోళికిరన్ , గుర్రంసిద్ధిరములు ,లెల్లెపటిపాపిరెడ్డి మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్, ఎంపిటిసి రేణుక పెంటయ్య గౌడ్ ,ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ రామిండ్ల నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



బడీడు పిల్లలు ప్రభుత్వపాఠశాలలోనే చదవాలి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

బడీడు పిల్లలంతా ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని జనసేన సమితి వ్యవస్థాపకఅధ్యక్షులు తగుళ్ల జనార్దన్‌యాదవ్ అన్నారు.శనివారం మండలంలోని కందగట్ల గ్రామంలోని ప్రైమరీ స్కూల్‌ను ఆయన సందర్శించి మాట్లాడారు.మన ఊరు-మన బడి కార్యక్రమానికి బడ్జెట్ పెంచాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలికవసతులు కల్పించాలి కోరారు.పేద ప్రజల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కోల కర్నాకర్,ముదిరాజ్, ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు, ఉపాధ్యాయులు మమత, చౌదరిరెడ్డి, విద్యార్థిసంఘాల నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



మహిళలపై దాడులను అరికట్టండంలో ప్రభుత్వాలు విఫలం

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

దేశంలో మహిళలకు రక్షణ పట్ల,వారి హక్కుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నర్సమ్మ అన్నారు.అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం మార్చి 8"సందర్భంగా ఆత్మకూర్ (ఎస్)మండలం పాత సూర్యాపేట గ్రామంలో సభ సామ ఉపేంద్ర అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో మహిళలపై రోజు రోజుకు దాడులు హత్యలు, లైంగికదాడులు జరుగుతున్నాయని విమర్శించారు.ప్రేమ పేరుతో అశ్లీల సినిమాలు, సాహిత్యం, సీరియల్స్ లో వస్తున్న విచ్చలవిడి సంస్కృతి యువతపై రద్దుతున్నరని అన్నారు. దీని ప్రభావం తో నేటి యువత పక్కదారి పడుతుందని విమర్శించారు.తద్వారా సమాజంలో మానవతా విలువలు దిగజారి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మరియమ్మ, మమత, పున్నమ్మ, రేవతి, నాగమ్మ,రేణుక, బుచ్చవమ్మ,మంగమ్మ,సుగుణమ్మ,సంధ్య,మహేశ్వరి,పరిపూర్ణ,రామ నర్సమ్మ,ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు జయరాం స్వామి జాతర

నవతెలంగాణ-చివ్వెంల

గిరిజనుల ఆరాధ్యదైవం జయరాం స్వామి, మెరమా యాడిల జాతర నేడు జరగనుందని ఆలయ పూజారి బానోతు లక్ష్మణ్ తెలిపారు.శనివారం ఆలయ ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవమైన జయరాంస్వామి దేవాలయం లో భక్తులు కోరిన కోరికలు తీరుస్తారని తెలిపారు. జాతరకు సూర్యాపేట జిల్లా నుండే కాకుండా ఉమ్మడి నల్లగొండ, ఖమ్మంజిల్లాల నుండి భక్తులు దర్శించుకుంటారని తెలిపారు.

ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయండి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

పదవ తరగతి విద్యార్థులు వచ్చే వార్షిక పరీక్షల్లో ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని ఎంఈఓ దారాసింగ్ కోరారు.శనివారం మండలపరిధిలోని ఏపూర్ జెడ్పీఎచ్ఎస్ పాఠశాలలో నూతన ప్రశ్నాపత్రంపై విద్యార్థులకు చేపట్టిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.పరీక్షలు సమయాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, జాన్‌పాషా, ఎస్ఎంసీ చైర్మెన్ల సంఘం మండల అధ్యక్షులు వెంకన్న, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొ న్నారు.



'శ్రీవాణి'లో స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలకేంద్రంలోని స్థానిక శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.హోంమంత్రిగా కొణతం సాయిచరణ్‌రెడ్డి,విద్యాశాఖ మంత్రిగా శ్రీనిత,విద్యుత్ శాఖ మంత్రిగా సాయిసిరిన్‌తేజ్,ఆరోగ్య శాఖ మంత్రిగా పూజిత,సూర్యాపేట జిల్లా కలెక్టర్‌గా కీర్తన,జాయింట్ కలెక్టర్‌గా కుసుమచందన, డీఈవోగా చరణ్ జీత్‌రెడ్డి,జెడ్పీ చైర్‌పర్సన్‌గా మధుమిత్ర, ఆర్డీవోగా నమ్రత,నియోజకవర్గ ఎమ్మెల్యేగా వర్షిత్‌రెడ్డి, తహసీల్దార్‌గా హరిణి, ఎంపీడీవోగా వైష్ణవి, ఎంఈఓగా సాయిసిరి చందన, కరెస్పాండెంట్‌గా రిషిక్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులుగా సాయిస్నేహ తమ పాత్రలను పోషించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కొనతం సీతారాంరెడ్డి, పాఠశాలఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఇంటింటికి టీడీపీ విజయవంతం చేయాలి



నవతెలంగాణ-కోదాదరూరల్

ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఓరుగంటి ప్రభాకర్ కోరారు.శనివారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి పార్టీ శ్రేణులతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలోపు గ్రామగ్రామాన క్యాడర్‌ను సమన్వయం చేసుకుంటూ గడప గడపకు నాడు పార్టీ అధికారంలో ఉన్న సమయంలో జరిగిన అభివృద్ధి బడుగు, బలహీనవర్గాలకు ఎన్టీఆర్ అందించిన సంక్షేమ పథకాలు వంటివి ప్రజలందరికీ వివరించాలన్నారు.నాడు చంద్రబాబు విజన్‌తోనే నేడు తెలంగాణ రాష్ట్రం ధనికరాష్ట్రంగా అవతరించిందన్నారు.తెలుగు ప్రజల ఆత్మగౌరవం నినాదంతో ఆవిర్భవించిన టీడీపీ జెండా ఎంతోమంది రాజకీయంగా అవకాశం ఇచ్చిందన్నారు.ప్రజల్లో పార్టీపై నేటికీ పూర్తి నమ్మకం ఉందన్నారు.19 ఏండ్లుగా పార్టీ అధికారంలో లేనప్పటికీ నాయకులు తమ స్వార్థం కోసం పార్టీని వీడారే తప్ప నిజమైన కార్యకర్తలు మాత్రం ఇంకా టీడీపీలోనే ఉన్నారన్నారు.అనంతరం ఇటీవల నియోజకవర్గ కోఆర్డినేటర్ గా నియామకమైన ఓరుగంటి ప్రభాకర్‌ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు బయ్యా నారాయణ, చిలుకూరు మండల కన్వీనర్ సాతులూరి గురవయ్య, నడిగూడెం కన్వీనర్ గుండునాగేశ్వరరావు, వైస్ఎంపీపీ జనపనేని కృష్ణారావు, కొల్లునర్సయ్య, వేమూరి సురేష్, మైక్‌నాగుల్,వట్టికూటి సైదులు, జనార్దన్‌రెడ్డి, డాక్టర్ శంకర్, గురవయ్య, ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ జిల్లాగా ఏర్పడే వరకు విశ్రమించదు

నవతెలంగాణ-నేరేడుచర్ల

మిర్యాలగూడ జిల్లాగా ఏర్పాటు చేసే వరకు అఖిలపక్ష నాయకులు విశ్రమించవద్దని మిర్యాలగూడ జిల్లా సాధన సమితి నాయకులు ధూళిపాళ ధనుంజయనాయుడు, జ్వాలా వెంకటేశ్వర్లు, చేగొండి మురళి కోరారు. శనివారం నేరేడుచర్లలో వారు మాట్లాడుతూ మిర్యాలగూడ,హుజూర్‌నగర్, నాగార్జునసాగర్ నియోజకవర్గాలు కలిపి మిర్యాలగూడకేంద్రంగా నూతన జిల్లాను ఏర్పాటు చేస్తే ప్రజలందరికీ పరిపాలన సౌలభ్యం సమ కూరుతుందన్నారు.జిల్లా కావడానికి అన్ని అర్హతలు ఉన్న మిర్యాలగూడ దురదృష్టవశాత్తు నిర్లక్ష్యానికి గురైందని పారిశ్రామికంగా, విద్యా పరంగా, అన్ని హంగులు ఉన్న మిర్యాలగూడను జిల్లాకేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరారు. రైలు సౌకర్యంతో పాటు విస్తారమైన సాగు భూములు పరిశ్రమలు ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావులసత్యం, ఏఐవైఎఫ్ మండలాధ్యక్షుడు ఎల్లబోయిన సింహాద్రి,రైతుసంఘం మండలఅధ్యక్షుడు కత్తి శ్రీనివాస్‌రెడ్డి, ఏఐఎస్ఎఫ్ నాయకులు రేఖ, ఉపేందర్, ఉల్లెందుల దుర్గయ్య పాల్గొన్నారు.



ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

మండలంలోని నసీంపేట ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు.కలెక్టర్‌గా బి.రాఘవి, డీఈఓగా పి.శ్రీజ,ఎంపీడీఓగా బి.అక్షయ,ఎంఈఓగా ఆర్.కార్తీక, సర్పంచ్‌గా డి.అను, ఎస్ఎంసీ చైర్మెన్‌గా డి.అంజలి, ప్రధానోపాధ్యాయురాలుగా బి.అనూష విధులను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ములకలపల్లి రవి, ఎస్ఎంసీచైర్మెన్ సాకాని సువర్ణ, ప్రధానోపాధ్యాయురాలు ఎమేలియా, ఉపాధ్యాయులు జి.హైమావతి, బి.శోభ, డి.రఘుపతి, జి.వెంకటయ్య, సుధీర్‌కుమార్, ఎల్.జ్యోతి పాల్గొన్నారు.

అందని జీతాలు

నవతెలంగాణ కోదాదరూరల్

మూడు నెలలుగా జీతాలు రాక గ్రామపంచాయతీ ఎన్ఎంఆర్ సిబ్బంది అనేక ఇబ్బందులు పడుతున్నారు. రోజురోజుకు పెరుగుతున్న ధరలకనుగుణంగా జీతాలు పెరగకపోగా అసలు ఉన్న జీతమే మూడు నెలలుగా ఇవ్వకపోవడంతో కుటుంబ పోషణ బహు కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలీచాలని జీతాలతో గత కొన్ని సంవత్సరాలుగా నెట్టుకొస్తున్నామని ప్రస్తుతం జీతాలు ఆగడంతో అప్పుల పాలు అవుతున్నామని తెలుపుతున్నారు.అందరికీ ఇచ్చే నెలకు 8500 రూపాయలు త్వరగా వేయాలని కోరుతున్నారు. గ్రామంలో పారిశుధ్యం, మంచినీటి సౌకర్యం ,విద్యుత్ దీపాలు, కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పనులు చేశారని, వీరికి జీతం వేగపోవడం ఏంటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.పోరాడి సాధించుకున్న తెలంగాణలో గ్రామపంచాయతీ కాంట్రాక్ట్ సిబ్బందిని పర్మినెంట్ చేయకపోగా వారి సమస్యలు పరిష్కరించకపోగా జీతాలు వేయడంలో అధికారులు తాత్సారం చేస్తున్నారని వాపోయారు.అధికారులు ఇప్పటికైనా స్పందించి గ్రామపంచాయతీ ఎన్ఎంఆర్ సిబ్బందికి జీతాలు యుద్ధప్రతిపాదికన వేయాలని కోరుతున్నారు.

ఇండ్లు గడవడం కష్టంగా ఉంది

బిల్‌కలెక్టర్ల జిల్లా ప్రధాన కార్యదర్శి-లింగయ్య



మూడు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో ఇండ్లు గడవడం కష్టంగా ఉంది.అధికారులు స్పందించి త్వరితగతిన జీతాలు వేయాలి.

నవతెలంగాణ

సాదా సీదాగా..సర్వసభ్య సమావేశం

- ఎలక్ట్రిసిటీ ఏఈపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం
- ప్రజా ప్రతినిధులతో అధికారులు సమన్వయంతో పని చేయాలి: ఎంపీపీ శ్వేత



నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సభ ప్రారంభం నుండి వివిధ శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన మూడు నెలల ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. రెండు, మూడు శాఖల సమీక్ష మినహా సమావేశం అధ్యంతం సాదాసీదాగా జరిగింది.

విద్యుత్ శాఖ పై సమీక్ష జరుగుతుండగా సర్పంచులు, ఎంపీటీసీలు ఒక్కసారిగా విద్యుత్ అధికారుల పనితీరును నిరసిస్తూ ఎలక్ట్రిసిటీ ఏఈని నిలదీశారు. గ్రామాల్లో విద్యుత్ అధికారులు అందుబాటులో ఉండడం లేదని, ఫోన్ చేస్తే కనీసం స్పందించడం లేదని, గ్రామాలలో కరెంటు స్తంభాలు నాటే విషయంలో సర్పంచులకు కనీస సమాచారం చెప్పకుండా అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన ఊరు మనబడి ప్రణాళికలో ఎంపిక చేసిన పాఠశాలలలోనే లేకుండా మిగతా గ్రామాల పాఠశాలలలో కూడా నెలకొని ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని పలువురు ప్రజా ప్రతినిధులు సభ దృష్టికి తీసుకువచ్చారు. కొన్ని గ్రామాలలో మిషన్ భగీరథ త్రాగునీరు సరిగా అందడం లేదని వాటర్ ట్యాంకుల నిర్మాణం అవసరం ఉందని తెలియజేశారు.

సమావేశాన్ని ఉద్దేశించి ఎంపిపి మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని పనిచేయాలని సూచించారు. సర్వసభ్య సమావేశానికి వచ్చేటప్పుడు అధికారులు పూర్తి నివేదికలతో రావాలని ఆదేశించారు. గ్రామాలలో ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని ఎటువంటి ఇబ్బందులకు ప్రజలు లోను కాకుండా చూసుకోవాలని కోరారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే. శేషు కుమార్, తహసీల్దార్ చిలుకూరి లాల్ బహదూర్, ప్రభుత్వ వైద్యులు సయ్యద్ ఇక్బాల్, మండల విద్యాధికారి గురువారావు, ఆర్ అండ్ బి ఏఈ మహమూద్, పంచాయతీ రాజ్ ఏఈ సతీష్ రెడ్డి, ఇరిగేషన్ డీ ఈ జాను నాయక్, ఏఈ రామచంద్రం, ఉద్యానవన అధికారి శ్వేత, వెటర్నరీ డాక్టర్ స్వాతి, ఎంపీటీసీలు సరిత, శ్రీదేవి, రమేష్, రాధిక, సాలమ్మ, సర్పంచులు హేమలత, శ్రీలత, పాండు, చందు, యాదగిరి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

పర్వత్‌రెడ్డి స్ఫూర్తితో ఉద్యమించాలి



నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ పాత తాలూకా కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి నాయకత్వం వహించి పార్టీ బలోపేతం నిర్విరంగ కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే అమరజీవి పల్లా పర్వత్ రెడ్డి స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్ల వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం పల్లా పర్వత రెడ్డి భవనంలో పర్వత్ రెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పెద్దవూర నియోజకవర్గంలో శాసనసభ్యులుగా పల్ల పర్వత్‌రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ,రాష్ట్ర సమితి సభ్యులు రమావత్ అంజయ్య నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లి నరసింహ, బొడ్డుపల్లి వెంకటరమణ, ఎండి మైనోద్దీన్, సుదర్శన్ రెడ్డి ,ధూమ్ బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ హాయంలోనే తెలంగాణ అభివృద్ధి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్



నవతెలంగాణ-మర్రిగూడ

టీడీపీ హాయంలోనే తెలంగాణ మొదటగా అభివృద్ధికి పురుడు పోసుకున్నదని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్యయాదవ్ అన్నారు. శనివారం మర్రిగూడ మండల కేంద్రంలోని ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ హయాంలో జరగని అభివృద్ధి స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించిన కొన్నాళ్లలోనే అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టారని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు హాయంలోనే హైదరాబాదులో అనేక పరిశ్రమలు వెలిసాయని, ఐటీ కంపెనీలను తెలంగాణకు తీసుకువచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని అన్నారు. రానున్న సాధారణ ఎన్నికల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మక్కని అప్పారావు, మండల పార్టీ కన్వీనర్ దోమల వెంకటయ్యమునుగోడు, నాంపల్లి మండల పార్టీ కన్వీనర్లు రావెల అంతోని,మొగుదాల పార్వతమ్మ, జిల్లా నాయకులు పగడాల లింగయ్య,పుప్పాల యాదయ్య,ముద్దం శ్రీనివాస్‌గౌడ్, ఉప్పునూతల సుగుణమ్మ, అంజయ్య, సత్యనారాయణ రెడ్డి, కృష్ణయ్య, కొట్టాం జంగయ్య, శ్రీను, మంగి మహేష్, నరేష్, పొడపంగి సైదులు,పందుల రాములు, కర్నాటి యాదగిరి,గుదే మహేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కుక్కలు, కోతులు స్వైరవిహారం

- చిన్నారులను, వృద్ధులను వణికిస్తున్న కుక్కలు
- భయాందోళన చెందుతున్న ప్రజలు
- మేక, గొర్రె పిల్లలు, కోళ్లను సైతం వదలని వీధి శునకాలు
- పిల్లలను మహిళలను వణికిస్తున్న కోతులు



నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోఎక్కడా చూసినా వీధికుక్కలు కోతుల భయం వెంటాడుతోంది అవిస్వైర విహారం చేస్తూచిన్నారులను మహిళలను వృద్ధులను మూగజీవాలను వెంటాడి గాయాలు చేస్తున్నాయి మండలంలోని, బట్టుగూడెం, ఉట్లపల్లి, చింతపల్లి, బసిరెడ్డిపల్లి, నాయనివాని కుంట, పెద్దవూర, పులిచర్ల, గర్నెకుంట, వెల్మగూడెం, తెప్పలమడుగు, పెద్దగూడెం, సిరసనగండ, చిన్నగూడెం గ్రామాల్లో కుక్కల బెడద తీవ్రంగా ఉంది నాయినవానింకుంటా పర్వేదుల చలకుర్తి బోనూతల నాగార్జున సాగర్లో కోతులు బెడద ఎక్కువగా వుంది గత కొద్ది రోజుల కింద ఉట్లపల్లి గ్రామానికి చెందిన ఐదేండ్ల బోగాల శశాంక్‌రెడ్డి అనే బాలుడు స్కూల్ వ్యాన్ ఎక్కుతుండగా కుక్క వెంబడించి మెడ నరం కొరికింది దీంతో పరిస్థితి విషమంగా ఉండడంతో చిన్నారిని సాగర్ కమలా నెహ్రూ ఆస్పత్రికి తరలించారు అక్కడినుంచి హైదరాబాద్‌కు తరలించారు ఇలాంటి సంఘటనలు చాలా గ్రామాల్లో జరుగుతున్నా అధికారులకు కనువిప్పు కలగడం లేదు గ్రామాల్లో పెంపుడకోళ్లు, గొర్రె పిల్లలు, మేక పిల్లలు కనిపిస్తే ఇక వాటికి పండుగే అయితే 30 రోజుల ప్రణాళికలో కుక్కల నియంత్రణపై అధికారులు ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు గత నాలుగు రోజుల క్రితం హైదరాబాద్ లోని అంబర్ పేటలో వీదుకుక్కలు దాడి చేసి ఐదేళ్ల బాలున్నీ చంపేశాయి ఈ ఘటన ఇప్పటి కళ్ళముందు కదలాడుతూనే ఉంది అది మరువకముందే నాగార్జున సాగర్ లో ఈ నెల 24 న కోతులు దాడి చేసి ఓ బాలునికి తీవ్ర గాయాలు చేశాయి గత కొద్దిరోజుల క్రితం రాత్రి సమయంలో అంతా పడుకుని ఉండగా బట్టుగూడెం గ్రామానికి చెందిన గుంటుక కోటిరెడ్డి గొర్ల దొడ్డిలోకి కుక్కల గుంపు ప్రవేశించింది గొర్రెలు బెదిరి అరుస్తుండడంతో లేచి చూడగా 3 గొర్రె పొటేళ్లను చీల్చి చంపేశాయి నాయనివాని కుంట గ్రామాలో గత రెండు రోజుల క్రితం ఏడేళ్ల బాలుని వెంట కోతులు వెంటబడ్డాయి అదేగ్రామంలో ఒక చిన్నారి వెంట రెండు వీధి కుక్కలు వెంటబడడం తో గ్రామస్తులు ఆచిన్నారిని కాపాడారు జనాభా కంటే కుక్కలు కోతులు ఎక్కువగా ఉన్నాయంటే ఇక ఏ రేంజిలో గ్రామాల్లో పరిస్థితి ఉందో అర్థం చేసుకోవచ్చు నాయినవాని కుంట స్టేజి వద్ద తెల్లవారు జామున వాకింగుకు వచ్చేయువకులను గత నాలుగు రోజుల క్రితం వెంబడించి కరిచాయి బట్టుగూడెంఉట్లపల్లి చింతపల్లి పెద్దవూరలో ఇదే పరిస్థితి నెలకొంది ఇప్పటికైనా మండల అభివృద్ధి అధికారులు కుక్కల నియంత్రణపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

గుంపులు గుంపులుగా ఉన్నాయి
దండు బిక్షం (బోనూతల)



గ్రామంలో కోతులు గుంపులు గుంపులు గా ఉన్నాయి కోతులు చిన్నపిల్లలు మహిళల వెంటపడి గాయలు చేస్తూన్నాయి పండ్ల తోటలు కూరగాయ తోటలు ధ్వంసం చేస్తున్నాయి ఇంట్లో జొరబడి తినుబండారాలు తీసుకెళుతున్నాయి వెంటనే సర్పంచ్ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి

బయటకు వెళ్లాలంటేనే భయంగా ఉంది
చిట్టిమల్ల బచ్చయ్య (వెల్మగూడెం)



మా ఊళ్లో 300 లు పైగా కుక్కలు ఉన్నాయి రోడ్ల పక్కనే పడుకుంటాయి అవి పడుకున్నాయని అలాగే వెళితే ఎగిరి మీదపడి ఎక్కడ పడితే అక్కడ గాయాలు చేస్తున్నాయి చిన్నపిల్లలు వృద్ధులు వికలాంగులను వెంటాడి కరుస్తున్నాయి. ప్రజలు బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్నాము.

ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కేంద్రంలోని శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాటలు బోధించిన తీరు ఆకట్టుకున్నది. ఉన్నత అధికారుల పాత్రలో విద్యార్థులు తనిఖీలు నిర్వహిస్తూ ఆకట్టుకున్నారు. జిల్లా కలెక్టర్‌గా పల్లె శ్రేయన్స్, డీఓ సయ్యద్, ఎంఈఓ అరుణ్, ప్రిన్సిపల్‌గా యశస్వినితో పాటు పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వివిధ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అయితగోని పాండుగౌడ్, ఉపాధ్యాయులు జాజాల రామకృష్ణ, మేరా యాదయ్య, రాజ్యలక్ష్మి, మౌనిక, స్వాతి, ప్రేమలత, రాఘవేందర్, బాబు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


హాలియా

మాడుగులపల్లి : మండలంలోని సీత్యా తండ గ్రామపంచాయతి అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది గీత, జానకి అయా విద్యార్థులు పాల్గొన్నారు.

హాలియా : అనుముల మండలం ఇబ్రహీంపేట ప్రాథమికొన్నత పాఠశాలలో శనివారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ఉన్నత అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా ఒకరోజు తమ పాత్రలను పోషించారు. శాసన సభ్యులుగా అశ్వత్ , ప్రధానోపాధ్యాయులుగా మల్లిక, మండల విద్యాధికారి గా పావని, డీఈఓగా జగదీశ్, కలెక్టర్‌గా అనుశ్రీ, వార్డ్ కౌన్సిలర్‌గా చరణ్, ఎస్ఎంసి చైర్మన్గా శివాని వ్యవహరించారు. ఉత్తమ


నకిరేకల్

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు సంగీతరావు చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దయాకర్ రెడ్డి, శంకరాచారి, ఓ. సరిత, డి .మహేశ్వరి, ఎన్ .సరిత, జమీల బేగం, సైమన్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : స్థానిక కృష్ణవేణి పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఒక్కరోజు ఉపాధ్యాయులుగా విద్యార్థులు వారి వారి బాధ్యతలుగా చక్కగా బోధించారు. ఆ వేడుకలో గవర్నర్‌గా ఎం. మనీషా , సీఎం గా అన్నేపర్తి సాత్విక ,డిప్యూటీ సీఎంగా కె. సిరి, విద్యాశాఖ మంత్రి , గా పూజిత రెడ్డి ,హోంమంత్రి గా జశ్వంత్ కన్నా ఐటీ మంత్రి, గా మొహీద్ ,ఉమెన్ డెవలప్మెంట్ గా లక్ష్మీ ప్రసన్న ,అగ్రికల్చర్ మినిస్టర్,గా దీక్షిత లేబర్ మినిస్టర్ ,రాహుల్ హెల్త్ మినిస్టర్ హరీష్ బిజెపి ఎమ్మెల్యే మహేష్ టీఎస్పీసీసీ విగ్నేష్ ఎమ్మెల్సీ జీవన్ భువనగిరి ఎంపీ శివ, సీఈఓ గంగోత్రి నల్గొండ కలెక్టర్ సహస్ర , యక్షిత, కీర్తి డిప్యూటీ కలెక్టర్ జి భార్గవి, శ్రావణి ఆర్డెడి కీర్తన నల్గొండ డీఈఓ జస్మిత, భువనగిరి డిప్యూటీ డిఈఓ ధృతి , సూర్యాపేట డిప్యూటీ సీఈవో హన్సిక, చండూర్ డిప్యూటీ డీవో గీత, ఎంఈఓ ఐ పూజ ,కేటీఎస్ డైరెక్టర్ సాయికిరణ్, కేటీఎస్ ప్రిన్సిపల్ సూరజ్,అకౌంటెంట్ భవాని, ఇంచార్జ్ పూజిత టిఆర్ఎస్ ఎమ్మెల్యే క్రాంతి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా వారి వారి విధులను సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జి. చంద్రశేఖర్, జోనల్ ఇంచార్జ్ శేఖర్ రెడ్డి,ప్రిన్సిపాల్ మహబూబూబ్ ఆలి, ఇంఛార్జి స్వప్న మేడం,సిహెచ్ అకౌంట్స్ ఇంఛార్జి సరిత, వైస్ ప్రిన్సిపల్ మెల్కి రాజు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

డిండి : డిండి మండలంలోని ప్రతాప్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరుపుకొన్నారు. కలెక్టర్ గా పల్లవి, జిల్లా విద్యాధికారిగా చరణ్, మండల విద్యాధికారిగా దుర్గాభవాని, ప్రధానోపాధ్యాయులుగా శివ, మండల వైద్యాధికారిగా సాన్వి, పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీమతి లక్ష్మి తిరుపతి , ప్రధానోపాధ్యాయులు నారోజు పవన్, ఉపాద్యాయులు వీరబాబు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.


డిండి

నకిరేకల్ : నకిరేకల్ పట్టణంలోని సరస్వతి హై స్కూల్‌లో శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగా శ్రీసాయి గణేష్, విద్యాశాఖ మంత్రిగా సిరివల్లి, ఎమ్మెల్యేగా పవన్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీగా గణేష్, కలెక్టర్‌గా నసీర్ బాబా, జాయింట్ కలెక్టర్‌గా భరత్, ఆర్డెడిగా యశ్వంత్, డీఈఓగా నాగరాణి, తహసిల్దార్‌గా భాను ప్రసాద్, కరస్పాండెంట్‌గా స్ఫూర్తి, ప్రిన్సిపాల్‌గా సాయి శృతి, హరిదీప్ ఏవోగా అనూష పాత్రలను పోషించారు. అనంతరం జరిగిన ముగింపు సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ మారుపాక నరసయ్య మాట్లాడారు. విద్యార్థుల్లో దాగిన ప్రతిభను వెలికి తీసేందుకు స్వపరిపాలన దినోత్సవాలు దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ యూసుఫ్, ఏవో సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పదవ తరగతి విద్యార్థుల అంతర్గత మార్కుల పరిశీలన

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడవిదేవులపల్లి, కేజీబీవీ అడవిదేవులపల్లి పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థుల అంతర్గత మార్కులను శనివారం జీ. సాంబశివరావు ఆధ్వర్యంలో ఎం.భీమ, ఎల్.నాగరాజు సబ్జెక్టు వారీగా రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండీ.అబ్బాస్ అలీ, కేజీబీవీ ఎస్ఓ పీ.పద్మారాణి, ఉపాధ్యాయులు ఎస్. శ్రీనివాసరావు, ఎం.కవిత, డీ.నీలియా, వై.అంకిరెడ్డి, ఎన్.సురేష్ కుమార్, ఎస్.మునీశ్వరి, సీహెచ్.శోభ, బీ.పార్వతి, ఎండీ.వాజిద్ అలీ, ఆర్. చంద్రకళ, కే.శేఖర్‌రెడ్డి, ఎల్. శ్రీనయ్య ఎం.హిమబిందు, కేజీబీవీ ఉపాధ్యాయినిలు సీహెచ్. విజయలక్ష్మి, ఎం.టీనా మార్గరేట్, కే.గీత, స్వప్న, అనూష, ఎస్.జ్యోతి, ఎం.వసంతకుమారి పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్నప్రాసన, అక్షరాభ్యాస వేడుకలు

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

అడవిడేవులపల్లీ మండలంలోని అడవిదేవులపల్లి 3వ, 4వ కేంద్రం, బాలాజితండ అంగన్వాడి కేంద్రాలలో శనివారం సామూహిక అన్నప్రాసన, అక్షరాభ్యాసం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ రమాదేవి మాట్లాడారు. ప్రజలందరూ అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి గర్భిణీలు, బాలింతలు, కిషోర్ బాలికలు, గ్రామస్థులు, పిల్లలు, అంగన్వాడి టీచర్స్ హేల్పర్స్ పాల్గొన్నారు.



'పరిహారమివ్వకుండా పరిహాసమాడుతున్న ప్రభుత్వం'

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ మండలం గొట్టిముక్కుల ప్రాజెక్టు భూ నిర్వాసితులకు పరిహారం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం పరిహాసమాడుతోందని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రమావత్ రమేష్‌నాయక్ ఆరోపించారు. శనివారం పార్టీ ఆధ్వర్యంలో గొట్టిముక్కుల ప్రాజెక్టును సందర్శించడానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టును సందర్శించడానికి వెళ్తున్న తమను పోలీసులు అడ్డుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. కొంతమందికి నష్టపరిహారం అందలేదని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కూడా ఇవ్వలేదని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. మాకు ఎలాంటి నష్ట పరిహారం అందించకుండా ప్రాజెక్టును పోలీసు పహారులలో పనులు పూర్తి చేసుకుంటున్నారని, అడిగిన వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు రావలసిన నష్టపరిహారాన్ని ప్రభుత్వ వెంటనే చెల్లించాలని, లేనిపక్షంలో భారీ ఎత్తున ధర్నా నిర్వహిస్తామని, ప్రాజెక్టు పనులు అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఇమ్రాన్‌ఖాన్, మాతంగి జాన్, అంకూరి వంశీ, కళ్యాణ్‌నాయక్, గణేష్, తదితరులున్నారు.

బెల్టు షాపులను రద్దు చేయాలి

నవతెలంగాణ-దేవరకొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన ఆదాయం కోసం బెల్టు షాపులను ప్రోత్సహిస్తూ స్థానికంగా ఉన్న గీతా కార్మికుల జీవన ఉపాధికి అడ్డుగా ఉన్న బెల్టు షాపులను ప్రోత్సహిస్తుందని తెలంగాణ గౌడ గీత సంఘాల సమన్వయ కమిటీ జిల్లా చైర్మెన్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. శనివారం స్థానికంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎక్సైజ్ అధికారులు సిండికేట్‌గా వైన్ షాపులను ఏర్పాటు చేసి ఎంఆర్పి రేట్ల కంటే అధిక ధరలకు అమ్మడానికి ప్రోత్సహిస్తున్నారన్నారు. గీతా కార్మికుల జీవనోపాధిని పట్టించుకోకుండా సిండికేట్ వ్యాపారులను, లావాదేవీలను ఆశించి గీతా కార్మికుల పొట్ట కొట్టే పరిస్థితులలో ఎక్సైజ్ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే గ్రామాలలో, పట్టణాలలో, బెల్టు షాపులను రద్దు చేయకపోతే మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో గౌడ సంఘం మండల అధ్యక్షులు చలమల్ల అంజయ్యగౌడ్, తిరుపతయ్యగౌడ్, పల్సర్ వీరయ్యగౌడ్, జిల్లా కోటేష్ గౌడ్, తదితరున్నారు.

పేద ప్రజలకు ఇండ్ల పట్టాలు అందించడమే లక్ష్యం

- **ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

నవతెలంగాణ-దేవరకొండ

పేద ప్రజలకు ఇండ్ల పట్టాలు అందించడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ, చింతపల్లి, పీఏ. పల్లి, మండలాలకు చెందిన జీవో ఎంఎస్ నెంబర్ 58 కింద అర్హులైన 120 మంది లబ్ధిదారులకు ప్రభుత్వ స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. పేద ప్రజలకు ఇళ్ల స్థలాల పట్టాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. పెరిగిన సంపద పేద ప్రజలకు అందించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారన్నారు. పేద ప్రజలు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని ఇల్లు నిర్మించుకున్న వారికి జీవో నెంబర్ 58, 59, ద్వారా హక్కు పత్రాలను అందించనున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో 484 డబల్ బెడ్‌రూమ్ ఇండ్లను లాటరీ పద్ధతిలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాజకీయ లబ్ది కోసం బీజేపీ నాయకులు ధర్నా చేయడం సిగ్గుచేటన్నారు. అత్యధిక డబల్ బెడ్ రూమ్ ఇండ్లు బీజేపీ సూచించిన నాయకులకే వచ్చాయని ఆరోపించారు. ఆ పార్టీ నాయకుల మాటలు ప్రజలు నమ్మొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, వైస్ చైర్మెన్ రహత్ అలీ, రైతుబంధు అధ్యక్షులు సిరందాసు కృష్ణయ్య, ఉజ్జిని విద్యాసాగర్‌రావు, చంద్రశేఖర్‌రెడ్డి, పొన్నబోయిన సైదులు, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, చిత్రం ప్రదీప్, ఇలియాస్, దేవరకొండ తహసీల్దార్ రాజు, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు ,పెద్ద సంఖ్యలో గులాబీ తీర్థం పుచ్చుకుంటున్నారని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతపల్లి మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన 120 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు ఎమ్మెల్యే గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జాతీయ రాజకీయాల్లో బీఆర్ఎస్ క్రియాశీలక పాత్ర పోషించనుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్రావు, యువజన విభాగం మండల అధ్యక్షులు ఉజ్జిని నరసింహారావు, వింజమూరి రవి, ఉజ్జిని రఘురావు, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

'ఆర్టీవోల దాడులకు వాహనాదారుల అవస్థలు'

నవతెలంగాణ-మునుగోడు



ఆర్టీవో అధికారులు గ్రామాల్లో , మండలాలలో జిల్లా కేంద్రాలలో దాడులు నిర్వహిస్తూ వాహనాలపైన రోడ్ టాక్స్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పొల్యూషన్ పేరుతో పట్టుబడ్డ వాహనాలపైన వేలకు వేలు కేసులు రాయడంతో వాహనాదారులు అర్ధాంతరంగా వాహనాలను అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందని మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ జీవన ఉపాధి కోసం పేద ప్రజలు బ్యాంకులలో ఫైనాన్స్‌లో అప్పులు తెచ్చుకొని ట్రాక్టర్లు, డీసీఎంలు, టాటా ఏసీలు, ఆటోల తోపాటు పలు వాహనాలు తెచ్చుకొని నడుపుకుంటూ జీవన కొనసాగిస్తున్నారు. అటు వాహనాలు సరిగా నడవక, గిరాకు లేక అవస్థలు పడుతుంటే ఆర్టీవో అధికారులు ఎక్కడపడితే అక్కడ దాడులు నిర్వహించి వాహనదారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, ఉన్నత అధికారులు వాహనదారులపైన ఉన్న కేసులను ఎత్తివేసి ఏళ్ల తరబడి నుండి పోలీస్ స్టేషన్‌లో తుప్పు పట్టిపోతున్న వాహనాలకు రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వాహనదారులతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండలం తిరగండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీడీపీఓ లావణ్య కుమారి హాజరై మాట్లాడారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించాలని పేర్కొన్నారు. లింగ వివక్షత చూపకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేసి, మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అయితగోని జంగయ్య అంగన్వాడి టీచర్లను, ఉపాధ్యాయులను, వార్డు మెంబర్లను శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద, వాడు మెంబర్ భారతమ్మ, ప్రధానోపాధ్యాయులు రమణ, ఉపాధ్యాయులు పార్వతమ్మ, అంగన్వాడి టీచర్లు శ్రీదేవి, నిర్మల, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : నాగార్జున సాగర్ హిల్ కాలనీలోని కెనాల్స్ అంగన్‌వాడీ సెంటర్లో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ సూపర్వైజర్ గౌస్య బేగం ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రం పరిధిలోని గర్భిణీ, బాలింత, మహిళలు, చిన్నారుల తల్లులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ గౌస్య బేగం మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో చిన్నపిల్లలకు అన్నప్రాసన, అక్షరాభాష్యం మొదలగు కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఉమా, శారద, సుధా, రాజేశ్వరి, అంగన్వాడి ఆయా ఆశ, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

లక్ష్యాన్ని ఎంచుకుని కష్టపడాలి

ట్రాస్మా జిల్లా గౌరవ అధ్యక్షులు మానాల ప్రభాకరరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని దాని సాధనకు కష్టపడాలని ట్రస్మా జిల్లా గౌరవ ఆధ్యక్షుడు మనాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. శనివారం నల్లగొండలోని న్యూస్ ఉన్నత పాఠశాలలో జరిగిన స్వపరిపాలన దినోత్సవం ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅథిగా హాజరై మాట్లాడారు. స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులు మంత్రులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా వివిధ పాత్రలు పోషించారని చెప్పారు. పాఠశాల చైర్మెన్ గుట్ల అనంతరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించి బహుమతులను అందజేశారు. విద్యార్థులు మంత్రులుగా మణిచందన, పూజిత, సిరి, సాయితీ, గిరిష్‌రాజ్, సాయినర్సిరెడ్డి, స్ఫూర్తి, కలెక్టరెగా సుజిత, డీఈవోగా బార్గవ్, ఎంఈఓగా, మమ, సాయిచరణ్, నిఖిత పోలిస్ ఆఫీసర్లుగా, కరస్పాండెంట్గా మల్లేష్, ప్రిన్సిపాల్ రాహలెలు పాల్గొన్నారు. ఈ కార్యక్రములో ట్రస్మా పట్టణ అధ్యక్షులు అజెబ్, ప్రిన్సిపాలె అయబెల్లి తిరుమలెరెడ్డి, స్పందన, ఫాతిమ, పర్వత్ రెడ్డి, లక్ష్మణ్, నగేష్, స్వామి, లింగయ్య, మల్లారెడ్డి, జ్యోతి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మొక్కలను పరిశీలించిన ఏజీ ఆడిట్ బృందం

నవతెలంగాణ-చండూర్

గట్టుప్పల్ మండలంలోని తెరట్‌పల్లి, కమ్మగూడెం, చండూర్ మండలంలోని కొండాపురం, పుల్లెంల, నేర్మట శీర్దపల్లి గ్రామాలలో రెండవ రోజు శనివారం ఏజీ ఆడిట్ బృందం సభ్యులు సమీర్ ఆలీ, రత్నాకర్ తనిఖీ చేశారు. గ్రామాలలో ఏర్పాటుచేసిన ప్రకృతి వనాలను, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మొక్కల కోసం ఖర్చు చేసిన నిధుల రికార్డులను పరిశీలించారు. అనంతరం చండూర్ ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాకోబు నాయక్, ఏపీ డి ఉపేందర్ రెడ్డి, ఎంపీఓ స్వరూప రాణి, ఏపీఓ శ్రీనివాస్, సర్పంచులు పంచాయతీ సెక్రెటరీలు, టీపే లు ఉన్నారు.